జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 10 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 337 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

## సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

**బెంగాల్ సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' పక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన

మిగతా1 2లో..

## స్పీకర్ తీరుపై విపక్షాల అసంతృప్తి

**అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచన**
**ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో

మిగతా 2లో..

నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రి కాబట్టి ఆయన కచ్చితంగా బడాబాయినే అని, ముఖ్యమంత్రి చోటాబాయి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని బడాబాయి అన్నారు కదా అని ఒక మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి స్పందించారు.ప్రధాని కాబట్టి ఆయన బడాబాయే అని చెప్పారు. ఇంగ్లీష్‌లో బిగ్ బ్రదర్ అంటారని, తాను హిందీలో చెప్పానని అన్నారు. 'మీరు టీ న్యూస్ జర్నలిస్టు అయినంత మాత్రాన మీ ముఖంలో నేను కేసీఆర్‌ను చూడను కదా. జర్నలిస్టుగానే చూస్తాను. అలాగే ప్రధానిని ప్రధానిగానే చూస్తాను.. ఆయన పెద్దన్నే' అని అన్నారు. మీ సారంతా ఇంగ్లీష్ నాకు రాదంటూ టీన్యూస్ జర్నలిస్టును ఉద్దేశించి ముఖ్యమంత్రి సరదాగా అన్నారు.

## ముగిసిన జీహెచ్‌ఎంసీ పదవీకాలం

### మేయర్ విజయలక్ష్మికి సన్మానం

హైదరాబాద్,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తన పదవి కాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారాన్ని మరువలేనని



చెప్పారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అదనపు అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం.. అక్కడ గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదికను కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందజేసింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని కర్ణన్ తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ పదవీకాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

## ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

**ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి**
**పార్టీ నేతలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం**

హైదరాబాద్,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12ఏళ్ల బీజేపీ పాలన, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో!?
- తెలంగాణ రూపాయి ఇస్తే.. 42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు ఏం చేస్తున్నట్లు!?
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం

మిగతా 2లో..

## మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు

**సిఎం సహా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేల ప్రచారం**
**బీజేపీ నుంచి రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్రమంత్రులు**
**బీఆర్‌ఎస్‌లో అంతా తామే అయిన కేటీఆర్, హరీశ్‌రావు**

హైదరాబాద్, ఫిబ్రవరి,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వంలో అన్ని పార్టీల నేతలు చెమటోర్చారు. చివరి రోజుల ఆయా ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, విపక్ష నేతలు సుడిగాలి పర్యటనలు చేపట్టి ప్రచారంలో పైచేయి సాధించాలని చూశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు,

మిగతా 12లో..




## భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

**రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జిఎస్టీ ఇంటిలిజెన్స్**

హైదరాబాద్,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ పట్టుకుంది. మిగతా 12లో..



# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

**116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం**

11న పోలింగ్‌కు ఎన్నికలసంఘం సర్వం ఏర్పాట్లు



హైదరాబాద్,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్‌ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో

మిగతా 2లో..

## 11న మున్సిపల్ పరిధిలో సెలవు

**నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీ**
**ఎన్నికలు పక్కాగా నిర్వహించాలని కలెక్టర్లకు ఆదేశం**

హైదరాబాద్,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): ఈ నెల11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు,

మిగతా 12లో..

## కాంగ్రెస్‌కు కాదు.. బీఆర్‌ఎస్‌కు ఓటేయండి

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్**

సంగారెడ్డి,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మిక సంఘం

మిగతా 12లో..

# రేవంత్ రెడ్డిని నమ్మి ప్రజలు మోసపోయారు..

**పరకాలను అభివృద్ధి చేసింది చల్లా ధర్మారెడ్డి**
**బిఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్న కేటీఆర్**

కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని, ఎన్నికల ముందు రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు నెరవేర్చకుండా ప్రజలు నష్టపోయేలా రేవంత్ రెడ్డి చేశారని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీ ల బాండ్ పేపరు రాసిచ్చి వాటిని అమలు చేయలేక విఫలమయ్యారని, మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకుల చొక్కా పట్టుకొని అడగాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో బస్టాండు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తెల్లారి లేస్తే కేసీఆర్ ను తిట్టడమే తప్పు చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కొరవడిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీ నెరవేర్చలేక పోయిందని, రేవంత్ రెడ్డిని నమ్మిన ప్రజలను నట్టేట ముంచారని అన్నారు.



5 లో

– పరకాల, ప్రజాజ్యోతి

# సంపాదకీయం

## తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి!

తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై విక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ విక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ధి ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి. తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృథా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయినీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి. ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

మొదటిపేజీ తరువాయి..

అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల



రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళు న్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షాణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

మొదటిపేజీ తరువాయి..

ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ





జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉ న్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరచడానికి 137 స్టాం÷-రగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ ఛైర్మన్ , డిప్యూటీ ఛైర్మన్ల ఎన్నిక ప్రక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

### మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు
### సిఎం రేవంత్‌పై ఎంపి డికె ఆరుణ ఆరోపణలు

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్సులు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

## సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

మొదటిపేజీ తరువాయి..

అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' పక్రియను ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది. ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ పక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్ట్రాలు దీన్ని అర్థం చేసుకోవాలి' అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాలు చేస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఎస్ఐఆర్ పక్రియలో 8,500 మంది ఆఫీసర్లు పాల్గొంటున్నట్టు విచారణ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. ఈ పని ముందే చేసి ఉంటే తాము ఆమోదించి ఉండేవాళ్లమన్నారు. మైక్రో-అబ్జర్వర్ల స్థానంలో ఉ పయోగించుకుంటున్న 8,000 మంది గ్రూప్-బి ఆధికారుల పేర్లు పంపడంలో ఎందుకు జాప్యం జరిగిందని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. ఫిబ్రవరి 4న తాము ఆదేశాలిస్తే ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎందుకు పంపించలేదని మమతాబెనర్జీని ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదన వినిపిస్తూ, ఎన్నికల కమిషన్ ఎప్పుడూ బి-గ్రూప్ ఆఫీసర్లను అడగలేదని, అలాంటి రిక్వెస్ట్ కూడా ఎప్పుడూ చేయలేదని చెప్పారు. ఓటర్ల స్థానికతను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇవ్వడం లేదని బెంగాల్ ప్రభుత్వ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దీంతో డాక్యుమెంట్ల వెరిఫికేషన్, ఎన్నికల తుది జాబితా గడువును మరో వారం రోజుల పాటు ఫిబ్రవరి 21 వరకూ పొడిగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.

## స్పీకర్ తీరుపై విపక్షాల అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి..

ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉ దయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు సమాచారం. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తాము నిరసన తెలిపామని, హింసకు దిగాలని తాము అనుకోలేదని, విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం ప్రధానికి లేకపోవడం వల్లే భయపడి సభకు రాలేదని మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు.

**LOSS OF DOCUMENT**

Notice is hereby given that the Original Registered Sale Deed bearing Document No. 2935/2015, belonging to Smt. Pujala Umabharathi, W/o Shiva Bharmaiah Pusala, R/o H. No. 13-6-250/3, Karwan, Asifnagar, Hyderabad – 102, has been lost. The said document was lost on 20-01-2026 at about 3:00 PM, while traveling from Tandur RTC Bus Stand to Hyderabad for personal work. If anyone finds the above said document, kindly hand over the same to the below address: Smt. Pujala Umabharathi W/o Shiva Bharmaiah Pusala H. No. 13-6-250/3, Karwan, Asifnagar, Hyderabad – 102
The person who finds and returns the document will be suitably rewarded.

12, 120

ఓట్ల లెక్కింపు సిబ్బంది తమ విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి

– కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా (ప్రతినిధి, ఫిబ్రవరి 9, (ప్రజాజ్యోతి)** : మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి తమ బాధ్యతలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనబోయే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియలో ప్రతి ఓటు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎటువంటి సందేహాలు వచ్చినా పై అధికారులను సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సంబంధిత ఫారాలను పకడ్బందీగా పూరించి, మొత్తం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్



**నేరడిగొండ ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి)** : కుమారి గ్రామ పంచాయతీ పరిధిలో గాజిలి గ్రామంలో టి డబ్ల్యు పి ఎస్ (ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ప్రస్తుతం సరైన ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విద్యార్థుల భద్రతకు ప్రమాదం ఉందని,పాఠశాల ప్రాంగణంలోకి అనధికార ప్రవేశాలు,పశువుల సంచారం జరుగుతున్నందున, దీనివల్ల విద్యార్థుల చదువుకు అంతరాయం కలుగుతూ, పాఠశాల ఆస్తికి నష్టం కలిగే అవకాశాలు ఉండటం వలన గాజిలి గ్రామ ప్రజలు సర్పంచ్, ఉప సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు.

గ్రామ ప్రజలు అడిగిన వెంటనే కాదనకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుటకు రు " 5 లక్షల వ్యయంతో గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ప్రహరీ గోడ నిర్మాణ పనులు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్, అగ్నిమల్ల గోవర్ధ,- అన్నన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, వార్డు సభ్యులు,జాదవ్ ఆకాష్, వార్డు సాయి కిరణ్, సిడం. సంబు, గ్రామస్తులు సార్ల హరీష్, లక్ష్మణ్, సంబు, గంగారం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలే మొదటి ఎజెండ

– సర్పంచ్ కొండముంజ మాధురి – రాజు





**మామడ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** : పోచంపాడు ( శ్రీ రామ సాగర్ ప్రాజెక్ట్) గ్రామంలో సోమవారం సర్పంచ్ కొండముంజ మాధురి – రాజు మాట్లాడుతూ గ్రామ సమస్యలే మొదటి ఏజెండగా ముందుకు వెళ్తున్నామని అందులో భాగంగానే వార్డు, వార్డు, తిరిగి కొన్ని సమస్యలు తన దృష్టికి రావడంతో మొదటగా గ్రామంలో అంగడి బజార్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ మరియు నెహ్రూ నగర్‌లో బోర్ నిర్మాణానికి భూమి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ ముంజ మాధురి – రాజు , ఏం పి డి వో సుదర్శన్, ఏ పి వో అశోక్ తో పాటు గ్రామ పంచాయతీ వార్డు మెంబెర్స్ మరియు గ్రామ ప్రజలు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కుమ్మరి కులస్తులను గెలిపించాలి



**జన్నారం, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కుమ్మరి కులస్తు లను గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం మాజీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోడూరు చంద్రయ్య కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరులు గత 78 ఏళ్లుగా మన తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఎమ్మె ల్సీగా, ప్రత్యక్షంగా ఎన్నికలలో గెలిచిన సందర్భాలు లేవని ఎందు కంటే కుమ్మరి కులస్తులలో భారీగా డబ్బు సంపాదించి కోట్ల రూపాయల ఖర్చు పెట్టే స్థితిలో లేనందున అసెంబ్లీ పార్లమెంటులో అడుగుపెట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరి కులస్తులే కాకుండా అనేక కులాల వారు ప్రజాప్రతినిధులుగా గెలిచి అసెంబ్లీ పార్లమెంటులలో అడుగుపెట్టని కులాల వారిని అన్ని కులాల వారు ఆదరించాలని రేపు జరగనున్న మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## శాంతి భద్రతల సమస్య లేకుండా పూర్తిస్థాయిలో భద్రత





**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి)**: ఆసిఫాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పా ట్లను ఎస్పీ నితిక పంత్ పరిశీ లించారు. అనంతరం ఆసిఫాబాద్ లోని మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలికలు, ఉర్దూ జెడ్పిఎస్ఎస్ పాఠశాలలను సందర్శించారు. పోలింగ్ రోజు తీసుకోవాల్సిన చర్యలు, భద్రతపై పోలీస్ అధికారులతో చర్చించారు. కౌంటింగ్ రోజు కౌంటింగ్ కేంద్రం వద్ద రోడ్లు, కళాశాల ఆవరణలో ఇతరులు ఉండకుండా జాగ్రత్త పడాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి శాంతి భద్రతల సమస్య లేకుండా పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎస్పీ వెంట ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గజానంద్ తదితరులు ఉన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన

# విద్య, పోషకాహారం అందించాలి

ఐటిడిఎ పీఓ యువరాజ్ మార్మాట్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9, (ప్రజాజ్యోతి)** : గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషకాహారం అందించాల్సిందిగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దస్తురాబాద్, కడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కడెం (బాలూరు) గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, భోజన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి భోజన నాణ్యత, సమయపాలనపై ప్రశ్నించారు. వండిన ఆహారాన్ని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. కడెం ఆశ్రమ పాఠశాలలో 170 మంది విద్యార్థుల్లో 115 మంది మాత్రమే హాజరై ఉండగా, హాజరు నమోదు తప్పుడు విధంగా చేయడంపై వార్డెన్‌ను హెచ్చరించారు. దస్తురాబాద్ పాఠశాలలో పల్స్ యాప్ అప్‌డేట్ చేయకపోవడం, నెట్‌వర్క్ కారణాలు చూపడం, తక్కువ మోతాదులో భోజనం అందించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పల్స్ యాప్ పనితీరుపై సమీక్షించి, సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రతి





రోజు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సారా కోరలు (గుడుంబా). కుటుంబాలు ఛిద్రం..

- గుప్పు మంటున్న గుడుంబా..!
- చిత్తవుతున్న జీవితాలు...
- చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు....
- పట్టించుకోని అబ్కారి శాఖ అధికారులు,..
- ముడుపుల మత్తులో మాయాజాలం, ఏరులై పారుతున్న గుడుంబా....
- నిద్రమత్తులో జిల్లా యంత్రాంగం ఉన్నత అదికారులు..

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 09, (ప్రజాజ్యోతి). ప్రతినిధి** : కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఒకప్పుడు పల్లెల్లో తెల్లవారుజామున వచ్చే కమ్మని వంటల వాసన స్థానంలో, నేడు చాలా చోట్ల గుడుంబా బట్టీల నుంచి వచ్చే ఘాటైన వాసన గుప్పుమంటోంది. "గుడుంబా" ఇది కేవలం ఒక మత్తు పానీయం కాదు, ఎందరో పేదల పాలిట మృత్యుపాశం. ఆ క్షణం ఇచ్చే మత్తు కోసం అల వాటు పడి, జీవితాలను బూడిద చేసుకుంటున్న వారి సంఖ్య, రోజురోజుకూ పెరుగుతూనే ఉంది.

**మత్తు వెనుక మృత్యువు తయారీలోని ప్రమాదాలు** : గుడుంబా తయారీలో వాడే పదార్థాల గురించి వింటేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. త్వరగా మత్తు రావడం కోసం తయారీదారులు ఇందులో: నవసారం (Ammonium Chloride)యూరియా కుళ్ళిన బెల్లం, నల్ల బెల్లం, స్పటిక, టార్చ్ లైట్ సెల్ పౌడర్, ఆఖరికి బ్యాటరీ సెల్స్‌లోని పౌడర్‌ను కూడా కలుపుతున్నారనే వార్తలు కలవరపెడు తున్నాయి. ఈ రసాయనాల కలయిక వల్ల తయారయ్యే మిథనాల్ నేరుగా మెదడు, కాలే యంపై దాడి చేస్తుంది. దీనివల్ల కంటిచూపు కోల్పోవడం, కిడ్నీలు పాడవ్వడం, ఆకలి కోల్పోవడం, గుడుంబాకే అలవాటు పడి, అకాల మరణం సంభవించే అవకాశం ఉంది.

**ఆర్థిక సంక్షోభం వైపు కుటుంబ భారం....** : రెక్కాడితే గానీ, డొక్కాడని కూలీలు, తాము కష్టపడి సంపాదించిన డబ్బును ఈ మత్తు కోసం తగలేస్తున్నారు.

**– గృహ హింస..** మత్తులో విచక్షణ కోల్పోయి భార్యాపిల్లలపై భౌతిక దాడులకు పాల్పడటం వల్ల కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమవుతోంది.

**– పిల్లల భవిష్యత్తు పై ప్రభావం....** : తండ్రి నాటు సారా గుడుంబా వ్యసనపరుడైతే, ఆ ప్రభావం పిల్లల చదువులపై పడి వారి భవిష్యత్తు అంధకారమవుతోంది.

**నిర్మూలన దిశగా అడుగులు** : ప్రభుత్వాలు, ఎన్జీవోలు (NGOs) గుడుంబా నిర్మూలనకు గట్టి ప్రయత్నాలే చేస్తున్నాయి.

**పోలీసుల నిఘా......** : బట్టీలపై దాడులు చేయడం, నిందితులపై 'పీడీ యాక్ట్' కేసులు నమోదు చేయడం వంటివి జరుగుతున్నాయి.అయినా గుడుంబా తయారీ దారులు కొండ ప్రాంతాలు, దట్టమైనఅడవి ప్రాంతం, నది పరివాహక ప్రాంతాలు,ఓర్రెలు వంకలు వంటి అడ్డలుగ చేసుకొని తయారు చేస్తున్నారు.

**ఉదాహరణ** : తలయి నది పరివాహక ప్రాంతంలో, అదేవిధంగా సోమిని, పెంచికల్ పేట్ పెద్దవాగు ప్రాంతంలో,గుడుంబా తయారు చేసి పల్లెలనుండి పట్టణాలకు తరలిస్తున్నారు.


**పునరావాసం కల్పించాలి.....** : గుడుంబా తయారీని వృత్తిగా చేసుకున్న వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను చూపడం ద్వారా వారిని మార్పు వైపు నడిపిస్తున్నారు.

చట్టాలు ఎన్ని ఉన్నా, ప్రజల్లో మార్పు రానంత వరకు ఈ సమస్యకు పూర్తి పరిష్కారం దొరకదు. "గుడుంబా రహిత గ్రామం – ఆరోగ్యవంతమైన సమాజం" అనే నినాదం ప్రతి గడపకూ చేరాలి..

# వాంకిడి ఇందిరా నగర్ కాలనీ అధ్వాన్నం

- ప్లాస్టిక్ చెత్తతో మూగజీవాలకు మృత్యుఘంట
- మంచినీటి పంపు వద్ద మురుగు కాలువలు ప్రజారోగ్యానికి పెనుముప్పు
- నామమాత్రపు శుభ్రత పనులపై కాలనీవాసుల ఆవేదన







**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి)** : అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజారోగ్యం అంటూ ప్రభుత్వాలు ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉందని వాంకిడి మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ నిరూపిస్తోంది. మండల కేంద్రంలోనే ఉన్న ఈ కాలనీ నేడు తీవ్ర నిర్లక్ష్యానికి, అధికార అలసత్వానికి ప్రతీకగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో నివసిస్తున్నప్పటికీ కనీస మౌలిక వసతులు అందని పరిస్థితి నెలకొనడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారుల పక్కనే చెత్త కుప్పలు, మంచినీటి వనరుల వద్ద మురుగు కాలువలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో మూగజీవాల ప్రాణాలు ప్రమాదంలో పడటం వంటి దారుణ పరిస్థితులు ఇందిరా నగర్ కాలనీలో ప్రతిరోజూ కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. రహదారే చెత్త డంపింగ్ యార్డ్ ఇందిరా నగర్ కాలనీకి ఆనుకుని ఉన్న ప్రధాన రహదారి వెంట ప్లాస్టిక్ కవర్లు, తినుబండారాల మిగులు, గృహ వ్యర్థాలు, పాడైన పదార్థాలు విచ్చలవిడిగా పడేసి ఉన్నాయి. చెత్తను తొలగించకపోవడంతో అది రోజుల తరబడి అలాగే ఉండి పెద్ద పెద్ద కుప్పలుగా మారుతోంది. రహదారి మీదుగా ప్రయాణించే వాహనదారులు, కాలనీలోకి వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షం పడినప్పుడు ఈ చెత్త నీటితో కలిసి కాలనీ అంతటా వ్యాపించి దుర్వాసన వెదజల్లుతోంది. కాలనీ పరిసర ప్రాంతం మొత్తం అపరిశుభ్రంగా మారడంతో నివాసయోగ్యం కాని ప్రాంతంలా మారిం దని స్థానికులు వాపోతున్నారు. ప్లాస్టిక్ చెత్తతో మూగజీవాల ప్రాణాలపై ముప్పు రహదారి పక్కనే పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు మూగజీవాలకు మృత్యుఘంటగా మారాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆవులు, గేదెలు, మేకలు చెత్తలో ఉన్న ప్లాస్టిక్‌ను ఆహారంగా భావించి తింటుండటంతో అవి తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయని తెలిపారు.

కొన్నిసార్లు మూగజీవాలు అకస్మాత్తుగా మరణించిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని చెబుతున్నారు. వెటర్నరీ వైద్యులను సంప్రదించిన ప్పుడు కూడా మూగజీవాల కడుపులో ప్లాస్టిక్ పేరుకుపోవడమే మరణాలకు కారణమని సంబంధిత అధికారులు ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**మంచినీటి పంపు వద్దే మురుగు నీరు** : కాలనీలో ప్రజలకు ప్రాణాధారమైన మంచినీటి చేతు పంపు సమీపంలోనే డ్రైనేజీ కాలువలు పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నాయి. మురుగు నీరు నిల్వ ఉండ టంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. ఇదే ప్రాంతంలో ప్రజలు తాగునీటి కోసం వెళ్లాల్సి రావడం అత్యంత ప్రమాదకరమని కాలనీవాసులు పేర్కొంటు న్నారు. మంచినీటి వనరుల వద్ద పరిశుభ్రత ఉండాల్సిన బదులు మురుగు నీరు ప్రవహించడం ప్రజారోగ్యానికి పెనుముప్పుగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడద వ్యాధుల ముప్పు డ్రైనేజీ కాలు వల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు తరచూ జ్వరాలు, వైరల్ ఫీవర్, చర్మవ్యాధులతో బాధ పడుతున్నారని కాలనీవాసులు చెబుతున్నారు. ప్రజారోగ్య శాఖ అధికారులు ఫాగింగ్, బ్లీచింగ్ వంటి చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ కాలనీ వైపు చూడడం లేదని విమర్శిస్తున్నారు. నామమాత్రపు పారిశుధ్య పనులు శుభ్రత పనులు జరుగుతున్నట్లు కాగితాల మీద మాత్రమే కనిపిస్తున్నాయని స్థాని కుల ఆరోపణ. అప్పుడప్పుడు శుభ్రత సిబ్బంది వచ్చి కొద్దిపాటి చెత్త తీసుకెళ్లి వెళ్లిపోతున్నారని, కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని అం టున్నారు. ఫోటోలు తీసుకుని, నివేదికలు పంపించి చేతులు దులుపుకుంటు న్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాలనీ సమస్యలపై పలు మార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ప్రజలు చెబుతున్నారు. మండల కేంద్రంలో ఉన్న కాలనీ పరిస్థితి ఇదైతే, ఇతర ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులు కూడా ఎన్నికల సమయంలో మాత్రమే కాలనీ గుర్తుకు వస్తోందని విమర్శిస్తున్నారు. ఇందిరా నగర్ కాలనీలో వెంటనే ప్రత్యేక శుభ్రత డ్రైవ్, ప్లాస్టిక్ వ్యర్థాలపై కఠిన నియంత్రణ,డ్రైనేజీ కాలువల పూర్తి శుభ్రపరిచే కార్యక్రమం, మంచినీటి వనరుల రక్షణ, మూగజీవాల సంరక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించకపోతే సమిష్టిగా ఉద్యమానికి దిగుతామని ఇందిరా నగర్ కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు. శాంతియుత నిరసనలు, వినతిపత్రాలు, అవసరమైతే ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామని, సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.

## పొనకల్ గ్రామాభివృద్ధికి సహకరించాలి-సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్



**జన్నారం,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి)** : పొనకల్ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ కోరారు. సోమవారం రోజున పొనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు.గ్రామసభలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మ,పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్త మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములేనని,ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రతి ఒక్కరు సకాలంలో ఇంటి పన్ను లు చెల్లించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాల జలపతి,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



**నేరడిగొండ ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి)** : నేరడిగొండ మండలం లోని తేజాపూర్ గ్రామంలో ఈరోజు క్షయవ్యాధి టిబి పై అవగాహన కార్యక్రమం కల్పించారు. రోగులను గుర్తించి ఎక్స్రే తీయించి. క్షయ వ్యాధిపై ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. హెచ్ ఈ ఓ పవర్ రవీందర్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి (టిబి) మైకోబాక్టీరి యం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే తీవ్రమైన అంటువ్యాధి, ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది, అయితే ఎముకలు, మెదడు మరియు మూత్రపిండాలను కూడా ప్రభావితం చేస్తుంది. 2–3 వారాల కంటే ఎక్కువ కాలం ఉండే దగ్గు, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, జ్వరం దీని ముఖ్య లక్షణాలు. ఇది గాలి ద్వారా వ్యాపిస్తుంది, కాబట్టి ప్రారంభ రోగనిర్ధా రణ మరియు యాంటీబయాటిక్స్ వాడకం, 6–9 నెలల పాటు, చికిత్సకు అవసరం. లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవ డం అవసరం అని తెలియజేశారు. ఇందులో గ్రామ సర్పంచ్ సింగారి వసుంధర, హెచ్ ఇ ఓ పవర్ రవీందర్, ఎం ఎల్ హెచ్ పి.వైష్ణవి, హెల్త్ సుప్రవైజర్ సంతోష్, ఎస్ టిఎస్ సుధా, ఏఎన్ఎం రాణి, హెచ్ఏ సాయన్న, అంగ న్వాడి భీమబాయి, జ్యోతి ఆశా తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపులో పారదర్శకత


కలెక్టరు అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9, (ప్రజాజ్యోతి)** : మున్సిపల్ ఎన్నికల లెక్కింపు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టరు అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టరు కార్యాలయంలో సోమవారం ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు పాల్గోని సిబ్బందిని శిక్షణ సంబంధించిన పలు ప్రశ్నలు అడిగారు సందేహాలు నివృత్తి చేశారు. అధికారులు అలసత్వం లేకుండా వ్యవహరించాలన్నారు. పట్టణ ఓట్ల లెక్కింపు, పంచాయతీల లెక్కింపు కన్నా సులభమని వివరిం చారు. దశలవారీగా జరిగే ఈ ప్రక్రియను అవగాహన చేసు కోవాలని సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లఘించ కుండా పూర్తి సన్నద్ధం కావాలని తెలిపారు .ఇతరాత్ర సందేహల నివృత్తికి ఇది వరకే అందజేసిన కరదీపికను అనుసరించాలన్నారు. లెక్కింపు ప్రక్రియపై మరింత అవగాహన కల్పించడానికి ఈ రెండు రోజుల్లో మరో మారు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టరు, జిల్లా విద్యాశాఖ అధికారి బోజన్న ,ఆర్పీలు కూన రమేశ్ సూపర్వ వైజర్లు, లెక్కింపు సహాయక సిబ్బంది, ఆర్వోలు, ఎ ఆర్వోలు పాల్గోన్నారు.

## క్యాతనపల్లి రెండో వార్డులో పుల్లూరి తిరుమల కళ్యాణ్ ఇంటింటి ప్రచారం

భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరిన అభ్యర్థి



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 9 ప్రజా జ్యోతి** : క్యాతనపల్లి మున్సిపాలిటీ రెండో వార్డులో ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుల్లూరి తిరుమల కళ్యాణ్ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి ఆశీర్వాదం కోరుతున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నిర్వహిస్తున్న ప్రచారానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీగా సేవలందించిన పుల్లూరి కళ్యాణ్ తన పదవీకాలంలో రెండో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్ల మరమ్మతులు, కాలువల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు చేపట్టి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేశానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించడం తన ప్రత్యేకత అని తెలిపారు. మళ్లీ రెండో వార్డు కౌన్సిలర్‌గా గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా మరింత పారదర్శకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, పేదల సంక్షేమ పథకాల అమలు, యువతకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజలు అభివృద్ధి, సేవా దృక్పథాన్ని గుర్తించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో రెండో వార్డులో రాజకీయ వేడి పెరుగుతున్న తరుణంలో పుల్లూరి తిరుమల కళ్యాణ్ ప్రచారం కీలకంగా మారింది. ఈనెల 11 తారీఖున రెండవ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పుల్లూరి తిరుమల కళ్యాణ్ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఆడపడుచులకు బిజెపి అభ్యర్థి చీరల పంపిణీ

- ఎండబెట్ల గ్రామంలో ప్రచారంలో దూసుకెళ్తున్న
- ఒకటో వార్డ్ అభ్యర్థి వంగా శ్రీనాథ్ గౌడ్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండ బెట్ల గ్రామంలో ఒకటో వార్డ్ కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి వంగా శ్రీనాథ్ గౌడ్, కాలనీలోని ప్రతి ఆడప డుచుకు సోమవారం చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి వంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ తమ సోదరుడిగా తమ





అమూల్యమైన ఓటు వేసి, కౌన్సిలర్గా ఒక్క మారు అవకాశం కల్పించాలని గ్రామంలోని మహిళా మణులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ఆయుధాన్ని ఒక వజ్రంలా హక్కు కల్పించడం జరిగిందని తద్వారా ఓటుకు నోటు కాకుండా యువకునికి ఆశీర్వదిస్తే ఎండబెట్ల గ్రామంలోని అన్ని సమస్యలను తీరుస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు చీరల పంపిణీ కార్యక్రమంలో తమ సొంత ఆడపడుచుని ఇచ్చి చెల్లి బావల ఆశీర్వాదం తీసుకొని ప్రచారం నిర్వహించామని ప్రజా జ్యోతి దినపత్రికకు వివరణలు ఆయన పేర్కొన్నారు. ప్రచారంలో గ్రామ యువకులు, బిజెపి నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అబద్ధానికి అభివృద్ధికి మధ్యన జరుగుతున్న యుద్ధం....

కొల్లాపూర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్న 19 వార్డుల అభ్యర్థులను టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 19 వార్డులలో ఉన్న కార్యకర్తలు గులాబీ దళపతిలో కలిసి ఆర్డిఓ ఆఫీస్ కార్యాలయము నుండి గులాబీ దళపతి మాజీ ఎమ్మెల్యే బీరం వర్షావర్ధన్ రెడ్డి అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారం భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.19 వార్డులలో నిలబెట్టిన టిఆర్ఎస్ పార్టీ దళపతి ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహ వరకు భారీ ఎత్తున టిఆర్ఎస్ పార్టీ జండాలతో డీజేల తో ర్యాలీగా బయలుదేరిన దృశ్యం. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు కావస్తున్నది కానీ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గుండు సున్నా కొల్లాపూర్ ఎన్టీఆర్ చివరస్త సెంటర్లో బహిరంగ ర్యాలీ ప్రదర్శన భాగంలో మాట్లాడారు. 30 సంవత్సరాలలో మంత్రి కొల్లాపూర్ పట్టణానికి





అభివృద్ధి చేసింది ఏమీ లేదని అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వము అమలు చేసిన పథకాలకే శంఖుస్థాపనలు కొబ్బరికా యలు కొట్టుకుంటూ గ్రామాలలో ప్రచారం మంత్రి. మళ్లీ మున్సిపల్ ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడుగు తున్నారని మంత్రిపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ప్రజా పాలన ప్రభుత్వ వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు అవుతున్న నాటి నుండి నేటి వరకు 6 గ్యారెంటీలు అమలు చేయలేదని పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ చివరస్త లో బహిరంగ ర్యాలీలో కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు ఇవ్వలేదు అదేవిధంగా మహిళలకు స్కూటీలు వృద్ధాప్య పెన్షన్లు 2000 రూపాయలు ఉన్నదానిని 4 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు కాలేదు కళ్యాణ లక్ష్మి కింద ఆడపడుచులకు లక్ష రూపాయల తో పాటు తులం బంగారు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు గుండు సున్నా. రైతులు పంట పొలాలలో చల్లుకునే యూరియా బస్తాలోను ఈ రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు సక్రమంగా అందుబాటులో అందించడం లేదని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.మళ్లీ ఇంకో కొత్త నాటకం సైకిల్ యాత్ర అని ప్రజలకు లేనిపోని కళ్ళు బొల్లు మాటలు చెప్పి ప్రజల ఓట్లు మభ్య పెట్టడానికే చేస్తున్న ప్రయత్నమని మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు ప్రజలారా మీరు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అన్ని గమనించాలి మీకు ఎప్పుడు సరైన అవకాశం వచ్చింది మీ ఓటును అబద్ధానికి అభివృద్ధికి మధ్యలో జరుగుతున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి మీరే బుద్ధి చెప్పాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం పైన మాట్లాడారు.

# శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి): అలంపూర్ ఆలయాల్లో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సంబంధిత శాఖల అధికా రులను ఆదేశించారు.అలంపూర్ శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల 14 నుంచి 18 వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భక్తులకు తాగునీటి కొరత లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.నిరంతరాయంగా విద్యుత్ సరఫరాతో పాటు,లైటింగ్ ఏర్పాట్లు,హెల్త్ క్యాంపులు నిర్వహించాల న్నారు.తుంగభద్ర నది తీరాన గజ ఈతగాళ్లను నియమించి,అనుకోని పరిస్థితుల్లో భక్తులను రక్షించడా నికి సిద్ధంగా ఉండేలా చూడాలన్నారు.పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయాల పరిసరా లను పరిశుభ్రంగా ఉంచేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత శాఖ అధికారులకు తెలిపారు.ఆర్టీసీ తరపున అదనపు బస్సులు నడిపేందుకు తగు చర్యలు



తీసుకోవాలన్నారు.రథోత్సవం నిర్వహించే ప్రాంతంలో రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని,అగ్నిమాపక శాఖ వాహనాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు.భక్తులకు అవసరమైన సేవలు అందించేందుకు వాలంటీర్లు,ఇతర సేవా సంస్థల సభ్యుల సహకారం తీసుకోవాలన్నారు.వీఐపీలు,ఇతర ప్రజాప్రతినిధులు దర్శనార్థం వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటోకాల్ ప్రకారం వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ ఆలయాల పరిసరాల్లో అవసర



మైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పోలీస్ శాఖ తరపున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును నియమిస్తున్నట్లు చెప్పారు.మహిళా భక్తుల సౌకర్యార్థం అదనంగా మహిళా కానిస్టేబుల్స్ ను నియమించను న్నట్లు పేర్కొన్నారు.మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు తమ పోలీస్ సిబ్బంది ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తారని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు,డీఎస్పీ మొగిలయ్య,అలంపూర్ ఆలయాల కార్య నిర్వహణాధి కారి దీప్తి, తహసిల్దార్ మంజుల,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల్లో కౌంటింగ్ ప్రక్రియ చాలా కీలకమైనదని,ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఐడిఓసి



సమావేశపు మందిరంలో బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ సూపర్వైజర్స్,అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లెక్కింపు చేపట్టే సిబ్బంది కేంద్రాలకు నిర్దేశిత సమయంలోగానే చేరుకుని, ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలన్నారు.మూడు వార్డులకు కలిపి ఒక రిటర్నింగ్ అధికారి లెక్కింపు ప్రక్రియ పర్యవే క్షిస్తారని పేర్కొన్నారు.మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించాక సాధారణ బ్యాలెట్ పేపర్స్ లెక్కించాల్సి ఉంటుందన్నారు.ఒక్కో వార్డులో రెండు నుంచి మూడు పోలింగ్ స్టేషన్లవారీగా బ్యాలెట్ బాక్స్ లు ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా లెక్కింపు చేయాల్సి ఉంటుందన్నారు.చెల్లుబాటు,చెల్లుబాటు కానీ బ్యాలెట్ పేపర్స్ విషయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించాలని,తుది నిర్ణయం సంబంధిత వార్డుల రిటర్నింగ్ అధికారులు తీసుకుంటారన్నారు.రీకౌంటింగ్ విషయంలో నిబంధనలు పాటించాలని,తుది ఫలితాన్ని ప్రకటించడానికి ముందే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఎన్ని కల సంఘం ప్రచురించిన హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి కౌంటింగ్ ప్రక్రియ నియమ, నిబంధనలను పూర్తిస్థాయిలో తెలుసు కోవాలని సూచించారు.ఎన్నికల్లో పోటీ చేసిన



అభ్యర్థులకు,ఏజెంట్లకు నిబంధనల ప్రకారం కౌటింగ్ కేంద్రాల వద్ద అనుమతించాలని, వారికి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు.మున్సి పల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసిందని,విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రమేష్ బాబు,శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

- - హామీలు గాలికొదిలిన ప్రభుత్వం
- -పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, వైద్య సదుపాయాల

లేమిపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) : తెలంగాణ కోసం ముందుండి పోరాడిన ప్రభుత్వ ఉద్యోగులకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ఆయన కఠినంగా తప్పుబట్టారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులు ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చనిపోయిన విశ్రాంత ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండటం తెలంగాణకే పరిమితమైందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి లేదన్నారు. 317 ఉత్తర్వులపై సమీక్ష చేసి భార్యాభర్తలను ఒకే జిల్లాలో నియమిస్తామని చెప్పి మాట తప్పారని, బదిలీల క్యాలెండర్ ఇస్తామని చెప్పినా అమలు చేయలేదని ఆరోపించారు. జర్నలిస్టులు, ఉద్యోగులకు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చి వెనక్కి తగ్గారని, వెల్నెస్ కేంద్రాల్లో కూడా మందులు అందుబాటులో లేవని విమర్శించారు. జీపీఎఫ్ డబ్బులు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల పలువురు ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో గుండెపోటుతో మరణించారని, ఇవి ప్రభుత్వ నిర్లక్ష్య హత్యలుగా పరిగణిం



చాల్సిందేనన్నారు. అంతేకాకుండా జీపీఎఫ్ విడుదలకు 20 శాతం కమిషన్ అడుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం, సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. “ఒకటో తేదీన జీతం ఇచ్చామనే ప్రచారం చేస్తూ మిగతా సమస్యలను దాచిపెడుతున్నారు” అని వ్యాఖ్యానించారు. ఉద్యోగి మరణిస్తే దహన సంస్కారాల ఖర్చులు కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయేలా వ్యవహరి స్తోందని తెలిపారు. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగులను అందరూ విశ్వసించే వారని, ఇప్పుడు ప్రభుత్వ తీరుతో ఆ గౌరవం దెబ్బతింటోందని అన్నారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# స్వతంత్ర అభ్యర్థి.. ఉల్లం గోండ్ల రాజు ప్రచారం లో ముందంజ

- ఉంగరం గుర్తుకు ఓటేసి ఒక్కసారి కౌన్సిలర్ గా అవకాశం కల్పించండి
- 21వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూలు జిల్లా మున్సిపల్ పార్టీ పరిధిలోని 21వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉల్లం గొండ్ల రాజు తనదైన



శైలిలో అధికార ప్రతిపక్ష పార్టీలకు దీటుగా వార్డు సభ్యులతో కలిసి వినూత్నంగా సోమవారం రోజు ప్రచారం నిర్వహించారు. స్వతంత్ర అభ్యర్థి అయిన రాజుకి కాలనీవాసులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ప్రచారంలో పాల్గొని మద్దతుగా నిలిచారు. కాగా రోజు రోజుకి అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారాలు తమదైన శైలిలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి ఉల్లం గోండ్ల రాజు మాట్లాడుతూ కాలనీవాసులు తమ అమూల్యమైన ఓటును వేసి, నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కాలనీవాసులకు కౌన్సిలర్ అభ్యర్థి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలనీలో ప్రధాన సమస్యలైన నీటి ఎద్దడిని తీరుస్తానని పేర్కొన్నారు. కాలనీలో మౌలిక వసతులైన సిసి రోడ్లు డ్రైనేజీలు కరెంట్ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కాలనీవా సులు ఒక్క మారు ఆకాశం వస్తే కౌన్సిలర్ గా కాకుండా మీ సేవకునిగా నిరంతరాయంగా శ్రమిస్తూ కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా మన్నారు. కాలనీలోని మేధావి వర్గం యువకులు తమ ఓటును ఉంగరం గుర్తుకు వేసి అత్యధికంగా గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా విద్య వైద్యం దవఖానాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గతంలో నేను ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేశానని ఆయన వ్యాఖ్యానించారు. నిరుపేదలైన చెంచు ఆదివాసు లకు మా ట్రస్టు ద్వారా దుప్పట్లు అనేక రూపాలలో సేవా కార్యక్రమం రూపంలో అందజేయడం జరిగిందన్నారు. గతంలో ఆలయాల ముందు ఆర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సేవ చేసే గుణం తనది అని 21 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఉల్లం గొండ్ల రాజు పేర్కొన్నారు. ప్రచారంలో కాలనీవాసులు యువకులు సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ హామీలు గాలిలో కలిసిపోయాయి

- అభివృద్ధి బ్రేక్, ప్రజల్లో ఆగ్రహం
-కాలనీల్లో ప్రచారంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఘాటు విమర్శలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో నగర అభివృద్ధి పూర్తిగా వెనక్కి వెళ్లిందని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. కార్పొరేషన్ పరిధిలోని జైనలీపూర్, గొల్లబండ తండా, కిద్వాయ్‌పేట్, పాలకొండ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. “ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉంటాడో ప్రజలకు తెలియని పరిస్థితి. పదవీకాలం పూర్తయ్యాక కనిపిస్తాడా లేదో కూడా తెలియదు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలవుతాయనే నమ్మకంతో ప్రజలు ఓటేశారు. ఇప్పుడు మోసపో యామని ఆలస్యంగా గ్రహిస్తున్నారు” అని వ్యాఖ్యానించారు.





బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. మన్యంకొండ రోప్‌వే ప్రాజెక్ట్ ఆగిపోవడం, బస్టాండ్ వద్ద హోటల్ నిర్మాణ పనులు నిలిచిపోవడంతో శికులు తుప్పు పట్టే స్థితికి చేరుకున్నాయని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగడానికి కాలనీలకు వెళ్లగానే ప్రజలు హామీల గురించి నిలదీస్తున్నారని తెలిపారు. “కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. మేము మళ్లీ అధికా రంలోకి వస్తే ఆగిపోయిన పనులతో పాటు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తాం” అని భరోసా ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమి కోసం కాంగ్రెస్, బీజేపీ నాయకులు కలిసిపని చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే కాలనీల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాడి కోట్లాది రూపాయల నిధులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. వెయ్యి పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తయినా పరికరాలు, వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, పేద ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్‌కు పరుగులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంతకుముందే మోసపోయారు మళ్ళీ మోసపోవద్దు

-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 09: పైపాడు గ్రామములో కాంగ్రెసు పార్టీ ప్రచారం జోరుగా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఎన్నికలు జరుగుతున్న వేళ సోమవారం ఉదయం వడ్డేపల్లి మున్సిపాలిటీలోని పైపాడు గ్రామం నందు ఒకటి,రెండవ వార్డుల అభ్యర్థుల తరపున



ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యేఎ ఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ..గత ఎన్నికల్లో పైపాడు ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎంతగానో ఆశీర్వదించారని నాకు మెజారిటీ ఇచ్చిన గ్రామాలలో ఒకటి అని కనుకనే ఈ ప్రాంతానికి 30కి పైగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించానని తెలిపారు.వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశామని వడ్డేపల్లి పట్టణంలోని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సంపత్ కుమార్ అన్నారు.
వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బంగారు రామకృష్ణారెడ్డి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని నాకు కుడి భుజం లాంటివారు అని అతనిని గెలిపించి వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని పైపాడు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ తో పాటు ఆర్డిఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామరెడ్డి, వడ్డపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,జగన్ గౌడ్,వాల్మీకి శ్రీను,విశ్వనాథరెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజున కాంగ్రెస్ పార్టీ జెండాలతో పెద్ద ఎత్తున ర్యాలీ...

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న 19 వార్డులలో మునిసిపల్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ప్రజలుగ్ కార్యకర్తలు కలసి ఆర్డిఓ కార్యాలయము నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున భారీ ర్యాలీగా నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ. 19 వార్డుల అభ్యర్థులు మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసిన అభ్యర్థులతో కలిసి కార్యకర్తలు అభిమానులతో కలసి రాష్ట్రమంత్రి ఎక్సైజ్ పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ జండాలతో పెద్ద ఎత్తున డీజేల తో ర్యాలీగా బయలుదేరిన మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పార్టీ కార్యకర్తలు అభిమానులు మంత్రి జూపల్లి కృష్ణారావు. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలకాల పరిమితిలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి కొల్లాపూర్ సెంటర్లో బహిరంగ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 19 వార్డుల అభ్యర్థులు గెలిచిన తక్షణమే కొల్లాపూర్ అభివృద్ధి రూప రేఖలు మారుస్తానని మంత్రి జూపల్లి ప్రజలకు వివరించారు. వ్యవసాయ పొలాలకు ఉచిత కరెంటు అందించిన ఘనత మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఉన్నదని ప్రచారం భాగంగా వార్డులలో ప్రజల కు వివరించారు. మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్న వార్డులలో మొదటి కాలనీ మురికినీటి కాలువలు



వారసుత్యాలు ఆలయ టెంపుల్ అభివృద్ధి విద్య వైద్య అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని ప్రజలకు వివరించారు.

## మోకుదెబ్బ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జూలూరి మనీష్ గౌడ్



**నర్సంపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టాణానికి చెందిన జూలూరి మనీష్ గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ అనుబంధ సంఘం యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు నీయామక పత్రం సోమవారం అందజేసినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. గౌడ కులస్తుల అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం మనీష్ గత కొన్నేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించి యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. ఈ పదవిలో మనీష్ గౌడ్ రెండేళ్లు కొనసాగుతాడన్నారు. తనను యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన అనంతుల రమేష్ గౌడ్, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, ఎరుకొండ కర్ణాకర్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్ కు మనీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**– కేయూసీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్**





**హసన్‌పర్తి, ఫిబ్రవరి–09(ప్రజాజ్యోతి) :** వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల, పాఠశాల బీమారంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూసీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, బాలికలు అనవసరమైన మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముందుగా చదువుపై దృష్టి సారించాలని, తెలియని వ్యక్తులతో సంభాషణలు చేయొద్దని, మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, అత్యవసర సహాయం, మహిళా భద్రత బృందాలు, బాల్య వివాహాల నివారణ, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మానవ అక్రమ రవాణా, బాధితులకు సహాయక కేంద్రం వంటి అంశాలపై వివరించారు. తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని, మోసాలకు గురైతే సైబర్ సహాయ కేంద్రం1930 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. పోలీస్ జాగృతి కళా బృందం ఆలపించిన సామాజిక చైతన్య గీతాలు విద్యార్థినులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో కేయూసీ ఎస్సై, కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి, అధ్యాపక బృందం, కానిస్టేబుళ్ల, అధికార సిబ్బంది, కళా బృందం ఇన్‌చార్జి మహిళా ఏఎస్సై నాగమణి, హెడ్ కానిస్టేబుళ్లు విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పోలీస్ కానిస్టేబుల్ పూల్ సింగ్, హోమ్ గార్డులు, కళాశాల–పాఠశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు





**హనుమకొండ, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి) :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నాయకత్వంలో హనుమకొండ జిల్లాలో కీలక అధికారులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ హరీష్ చంద్ర రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్‌లను కలిసి శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, వాటిపై వినతి పత్రాలను సమర్పించారు. ప్రధానంగా సమాచార హక్కు చట్టం అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందడంలో జరుగుతున్న జాప్యాలు, ప్రజలకు అవసరమైన పారదర్శకత పెంపు, అలాగే ఆసుపత్రులు, రెవెన్యూ శాఖలతో సంబంధం ఉన్న సమస్యలను వివరించారు. ఈ విషయాలపై స్పందించిన అధికారులు సమస్యలను సవివరంగా విని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు, హనుమకొండ, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సల్లా ఉద్దీన్ అయుబ్ ఖాన్‌కు ప్రజల మద్దతు వెల్లువ



**నర్సంపేట ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకున్న వేళ 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సల్లా ఉద్దీన్ అయుబ్ ఖాన్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, ప్రజా సమావేశాలతో వార్డు ప్రజలకు చేరువవుతూ ఆయన విస్తృత మద్దతు సంపాదిస్తున్నారు. వార్డులోని తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై స్పష్టమైన హామీలు ఇస్తూ అభ్యర్థి ముందుకెళ్తున్నారు. యువత, మహిళలు, సీనియర్ పౌరులతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటోంది. సల్లా ఉద్దీన్ అయుబ్ ఖాన్ చేపడుతున్న ప్రచార కార్యక్రమాలకు రోజురోజుకు స్పందన పెరుగుతోంది. "వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా" అనే నినాదంతో ఆయన ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# గిరి ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

**డా.సంతోష్ ప్రచారానికి బ్రహ్మరథం**





**పరకాల, ఫిబ్రవరి 09, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల బీజేపీ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణంలోని 21వ వార్డులో నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హాజరయ్యారు. డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పరకాల అభివృద్ధి కోసం కృషి చేసే వారికి కాకుండా డబ్బున్న వారికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు టికెట్లు ఇచ్చాయని విమర్శించారు. ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును తిరిగి సంపాదించేందుకే వారు ప్రయత్నిస్తారని, అలాంటి వారికి ఓటు వేయవద్దని ఓటర్లను కోరారు. బీజేపీ అభ్యర్థులు అవినీతి లేకుండా అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. 21వ వార్డులో బీజేపీ అభ్యర్థి బండారి గిరి ప్రసాద్ యువ నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాల కోసం నిలబడ్డాడని అన్నారు. పరకాల పట్టణ వ్యాపారాలు అభివృద్ధి చెందాలంటే ఇలాంటి యువ నాయకులను గెలిపించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ చేసిన ప్రచారానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మరథం పట్టారు. బీజేపీ పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తున్న నాయకుల కృషిని పార్టీ నేతలు అభినందించారు. ఈ ప్రచారంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని నమ్మి ప్రజలు మోసపోయారు..







- పరకాలను అభివృద్ధి చేసింది చల్లా ధర్మారెడ్డి..
- బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్న కేటీఆర్..

**పరకాల ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని, ఎన్నికల ముందు రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు నెరవేర్చకుండా ప్రజలు నష్టపోయేలా రేవంత్ రెడ్డి చేశారని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీ ల బాండ్ పేపరు రాసిచ్చి వాటిని అమలు చేయలేక విఫలమయ్యారని, మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకుల చొక్కా పట్టుకొని అడగాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో బస్టాండు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తెల్లారి లేస్తే కేసీఆర్ ను తిట్టడమే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కొరవడిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీ నెరవేర్చలేకపోయిందని, రేవంత్ రెడ్డిని నమ్మిన ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. అన్న వస్త్రం కోసం వస్తే ఉన్న వస్త్రం పోయిన చందంగా మార్పు మార్పు అన్న ప్రజలారా ఈరోజు ఆగమయ్యారా అని కేటీఆర్ ప్రజలను అడిగారు. ఏ హామీని నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలని రేవూరి ప్రకాష్ రెడ్డిని ఆడబిడ్డలు నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెల్లని 2000 నోట్లు ఇస్తారు జాగ్రత్త అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఇచ్చే డబ్బులు తీసుకొని బిఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కేటీఆర్ ప్రజలను కోరారు. పరకాలను ఏం అభివృద్ధి చేశావని రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రజలను ఓట్లు అడగడానికి వెళుతున్నావు అని, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కెసిఆర్ ఆశీస్సులతో నిధులు తీసుకువచ్చి పరకాలలోని ప్రభుత్వ పలు నూతన భవనాల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం చేశారని కేటీఆర్ అన్నారు. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడ :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఓట్లు అడగడానికి పరకాలలో ఏం అభివృద్ధి చేశావని ప్రజల వద్దకు వెళ్తున్నావని బిఆర్ఎస్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార రోడ్ షో కార్యక్రమాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరైనారు. గతంలో ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి ఆదాపాతాలలోనికి తొక్కేశావ్, నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని తండాలు ఉన్నాయో నీకు తెలియదు, ఏం అభివృద్ధి చేశావో అక్కడి ప్రజలు చెబుతారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఇప్పుడు పరకాల అభివృద్ధి చేస్తానని, ఎంతో చరిత్ర గల పరకాలను నిర్వీర్యం చేయడానికి పూనుకున్నావని విమర్శించారు. మెగా టెక్స్టైల్ పార్క్, పరకాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, కూరగాయల మార్కెట్, వంద పడకల ఆసుపత్రి, ఆయుష్ ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాల, బస్తీ దావకానల నూతన భవన నిర్మాణాలకు మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నిధులు తీసుకొచ్చి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలోని సెంట్రల్ లైటింగ్, అంబేద్కర్ సెంటర్ ప్రధాన రోడ్డు కల్వర్టు, హౌసింగ్ బోర్డు నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు నూతన బైపాస్ రోడ్డు, పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో జరిగినవే అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ నూతన భవనాలకు రంగులు వేసి, శిలాఫలకాలు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని పులిని చూసి నక్కలు వాత పెట్టుకున్న చందంగా రేవూరి ప్రకాష్ రెడ్డి తీరు సిగ్గుచేటని విమర్శించారు. అమాయకులైన తెలంగాణ ప్రజలను ఆరు గ్యారెంటీ ల పేరుతో రేవంత్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి మోసం చేసి గద్దెనెక్కారని, అదే తెలంగాణ ప్రజలు మేల్కొని ఈ మున్సిపల్ ఎన్నికలతో పాటు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మీ భరతం పట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డుల్లోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, గండ్ర రమణారెడ్డి, నన్నపనేని నరేందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్య సేవల్లో మెడికవర్ హాస్పిటల్ ముందంజ

**24x7 ఎమర్జెన్సీ, ఐసీయూ మరియు రేడియాలజీతో వేగవంతమైన చికిత్స**




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే వ్యాధి నిర్ధారణ మరియు సమయానికి చికిత్స ఎంతో కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రారంభం నుంచే మెడికవర్ హాస్పిటల్స్ 24 గంటల పాటు నిరంతరంగా పనిచేసే ఎమర్జెన్సీ రూమ్ (ఈ ఆర్), ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐ సి యు) మరియు రేడియాలజీ సేవలను సమర్థవంతంగా అందిస్తూ, అత్యవసర రోగులకు ఆలస్యం లేకుండా వేగవంతమైన చికిత్సను అందిస్తోంది. హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగం రౌండ్ ది క్లాక్ సేవలతో అనుభవజ్ఞులైన ఎమర్జెన్సీ వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బందితో పనిచేస్తోంది. ట్రామా, గుండెపోటు, స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు వంటి అత్యవసర కేసులను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రియాజ్ విధానాలను అమలు చేస్తున్నారు. ఐసీయూ విభాగం ఆధునిక వెంటిలేటర్లు, నిరంతర మానిటరింగ్ వ్యవస్థలు, ప్రాణాధార పరికరాలతో సన్నద్ధంగా ఉండి, అనుభవజ్ఞులైన ఇంటెన్సివిస్టులు మరియు క్రిటికల్ కేర్ సిబ్బంది ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందిస్తోంది. అదనంగా, రేడియాలజీ విభాగం కూడా 24 గంటల పాటు సీటీ మరియు ఎంఆర్ఐ స్కాన్లు, డిజిటల్ ఎక్స్–రేలు, అల్ట్రాసౌండ్ వంటి వేగవంతమైన నిర్ధారణ సేవలను అందిస్తూ, వైద్యులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేలా సహకరిస్తోంది. ఎమర్జెన్సీ, ఐసీయూ మరియు రేడియాలజీ విభాగాల మధ్య సమన్వయం మెడికవర్ హాస్పిటల్స్ ప్రధాన బలంగా నిలుస్తుందని, దీని ద్వారా సమాజానికి నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించడంతో పాటు రోగుల ఆరోగ్య ఫలితాలు మెరుగుపడుతున్నాయని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో డా. లక్ష్మీ దీపక్ (కన్సల్టెంట్ క్రిటికల్ కేర్), డా. శాలిని (కన్సల్టెంట్ క్రిటికల్ కేర్), డా. దినేష్ (కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్), డా. శుష్మ ప్రియాంక (కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్), డా. శుషాంత్ (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్), డా. అనిత (మెడికల్ హెడ్), నమ్రత (సెంటర్ హెడ్) పాల్గొన్నారు.

# ఫిర్యాదు బాక్సుల్లో రెండు ఫిర్యాదులు

**పరిష్కారానికి చర్యలు – సర్పంచి సరిత**





**కాళేశ్వరం ఫిబ్రవరి:08(ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్సులను సోమవారం తెరిచి పరిశీలించగా రెండు ఫిర్యాదులు అందినట్లు సర్పంచి సరిత తెలిపారు. వాటిలో ఒక ఫిర్యాదులో గ్రామంలో మద్యం అమ్మకాలను నిషేధించాలని, మరొక ఫిర్యాదులో నేతకాని కాలనీలో కరెంటు స్తంభం ఏర్పాటు చేయాలని కోరినట్లు ఆమె వెల్లడించారు. మద్యం అమ్మకాల విషయంలో గ్రామంలోని కిరాణా దుకాణాల యజమానులతో మాట్లాడి మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించినట్లు తెలిపారు. మద్యం సేవించడం వల్ల పలువురు అనారోగ్యానికి గురవుతున్నారని, గ్రామంలో మద్యం నిషేధం అవసరమని సూచించామని అన్నారు. అలాగే కరెంటు స్తంభం ఏర్పాటు విషయమై విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచి సరిత తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామసభ నిర్వహించి, గ్రామంలోని పలు సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. అంగన్వాడి భవనం కోసం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు సంతోష్, తేజస్విని, శ్రీజ,మనక్క, వెంకటేష్, కార్యదర్శి స్వాతి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఎమ్మెల్యే రేవూరి ప్రచారం



**పరకాల, ఫిబ్రవరి 09, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి సోమవారం పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మోసపూరిత బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మవద్దని సూచిస్తూ, గత పాలకుల కారణంగా పట్టణం వెనుకబడిందన్నారు. కాంగ్రెస్ పాలనతోనే పరకాల అభివృద్ధి సాధ్యమని, సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు తదితర వసతులతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి



**పరకాల, ఫిబ్రవరి 09, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ ధర్మసమాజ్ పార్టీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం ఝాన్సీ సుమన్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. పరకాల పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని, మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గడ్డం సుమన్, గడ్డం శివకుమార్, గడ్డం విశ్వనాథం, మధుసూదన్, గజవెల్లి రాజు, గడ్డం సతీష్, గడ్డం వెంకటయ్య, గడ్డం ఆంజనేయస్వామి, గడ్డం రాజమ్మ, దాదాపు 30 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

### భగీరథ లీకేజి సమస్య పరిష్కారానికి

## సర్పంచ్ చొరవ

**కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ**



**మల్హర్, ఫిబ్రవరి 09 ప్రజాజ్యోతి :** మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని నాలుగో వార్డులో గత కొద్ది రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజి ఏర్పడడంతో వార్డు ప్రజలతో సమస్యను తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ వెంటనే స్పందించి ప్రజలకు సురక్షిత మంచి నీరు అందించడం కోసం పంచాయతీ సిబ్బందితో పైప్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టి లీకేజి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. పైప్ లైన్ లీకేజి సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన సర్పంచ్ కొండ రాజమ్మకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు సభ్యులు లాకావత్ లక్ష్మి తిరుపతి, 5వ వార్డు సభ్యులు మాందరపు రవళి ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు సభ్యులు గొట్టం లక్ష్మినారాయణ, భూక్య నరేష్, యూత్ అధ్యక్షులు లకావత్ రాజేందర్, ఆంబోతు స్వామి నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అక్షర సమరమే ప్రజాజ్యోతి

**కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్**



**మల్హర్, ఫిబ్రవరి 09 ప్రజాజ్యోతి :** ప్రజా సమస్యల పై నిరంతరం అక్షర సమరం చేసే పత్రిక ప్రజాజ్యోతి దినపత్రిక అని కొయ్యూరు ఎస్ఐ 2 రజన్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్ లో ప్రజాజ్యోతి 2026 నూతన క్యాలెండర్ ను ప్రజాజ్యోతి రిపోర్టర్ మడుగురి నాగరాజు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిజాయితీతో కూడిన జర్నలిజం ఎవరికి భయపడకుండా పనిచేసినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. పత్రికలు నిష్పక్షపాతంగా సమస్యలను బయటకు తీస్తే అవి పరిష్కారమై చాలామందికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మాచర్ల మధుకర్, సూర్య రిపోర్టర్ ముడితనపెల్లి ప్రభాకర్, విజన్ ఆంధ్ర రిపోర్టర్ రావుల ఆంజనేయులు, ప్రజాకలం రిపోర్టర్ చొప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయానికి మంచినీటి సౌకర్యం అందించిన సర్పంచ్

గుండాల, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలోని వెల్మజాల గ్రామ శివాలయానికి గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సమస్య ఎదురవుతుండ



డంతో గ్రామ సర్పంచ్ స్పందించి ప్రత్యేకంగా నీటి సదుపాయాన్ని కల్పించారు. శివాలయానికి వచ్చే భక్తులు, గ్రామస్థులు సౌకర్యవంతంగా నీరు వినియోగించుకునేలా నూతన నీటి పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా ఈ చర్యలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు కొనసాగిస్తామని సర్పంచ్ వెల్లడించారు. శివాలయానికి మంచినీటి సౌకర్యం కల్పించినందుకు గ్రామస్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాస ప్రసాద్ వార్డు సభ్యులు ఊడుగుల మంజుల అశోక్, అయితాగాని బాలకృష్ణ, ఎనగందుల బాలరాజు, గ్రామస్థులు కురిమిళ్ళ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల వైఫల్యాలపై ప్రజల తిరుగుబాటు

## 5వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా మలిపెద్ది రజిత దూకుడు

మోత్కూరు ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ ఐదవ వార్డులో ఈసారి ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. సంవత్సరాలుగా అధికార–ప్రతిపక్షాల నిర్లక్ష్యానికి గురైన ప్రజలు ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థి మలిపెద్ది రజిత వైపు ఆశతో చూస్తున్నారు. పార్టీల పేరుతో ఓట్లు అడిగి గెలిచిన



తర్వాత వార్డును మరిచిపోయిన నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు పరిస్థితి కనిపిస్తోంది. 5వ వార్డులో తాగునీటి సమస్య, డ్రైనేజీ అవ్యవస్థ, రోడ్ల దుస్థితి, వీధిదీపాల కొరత వంటి మౌలిక సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాని పరిస్థితిని రజిత ప్రజల ముందుంచుతున్నారు. హామీలు ఇచ్చి మాయమయ్యే రాజకీయాలు కాదు. సమస్యలు పరిష్కరించే పాలన కావాలి" అంటూ ఆమె ప్రచారంలో ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొంటూ ప్రజల సమస్యలను నేరుగా వింటూ, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణను వివరించడం రజిత ప్రత్యేకతగా నిలుస్తోంది. పార్టీ ఒత్తిళ్లకు లోనుకాకుండా, పూర్తిగా ప్రజల తరఫున పోరాడతానని ఆమె హామీ ఇస్తున్నారు. నాయకురాలిగా కాదు, మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వచ్చాను" అన్న మాటలు ఓటర్లను ఆకట్టుకుంటున్నాయి. వార్డులో మార్పు కావాలని భావిస్తున్న యువత, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున రజితకు మద్దతు పలుకుతున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ రాజకీయాలకు చెక్ పెట్టి, నిజాయితీ గల స్వతంత్ర స్వరం గెలుస్తుందా అనే చర్చ మోత్కూర్‌లో జోరుగా సాగుతోంది.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

నడిగూడెం, ఫిబ్రవరి 9 ,ప్రజా జ్యోతి: వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేసి ముందస్తు ప్రణాళికలు చేపడుతున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కరివిరాలగ్రామ పంచాయతీ





కార్యాలయం నందు మారోజు పార్వతమ్మ అధ్యక్షతన నిర్వహించిన విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బోర్ మోటార్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని,వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు.పైప్ లైన్లకు లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మత్తులు చేపట్టి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అన్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉష, అంగన్వాడిలు సరిత, లక్ష్మి, తది తరులు పాల్గొన్నారు.

# అధికార–ప్రతిపక్షాల వైఫల్యాలపై ప్రజల తిరుగుబాటు

## 5వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి అనురాధ దూకుడు

మోత్కూర్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ ఐదవ వార్డులో ఈసారి ఎన్నికలు భిన్నంగా మారుతున్నాయి. అధికార పార్టీ, ప్రతిపక్షాల హామీలకు విసిగిపోయిన ప్రజలు స్వతంత్ర అభ్యర్థి అనురాధ వైపు చూస్తున్నారు. వార్డు సమస్యలను పట్టించుకోని పాలకుల నిర్లక్ష్యానికి నిరసనగా ప్రజలు స్వతంత్ర పోరాటానికి మద్దతు పలుకుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు ఐదవ వార్డులో మౌలిక వసతుల పేరుతో జరిగిన పనులు కాగితాలకే పరిమితమయ్యాయని, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాల సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాని వాస్తవాలను అనురాధ ప్రజల ముందుంచుతున్నారు. పార్టీ గుర్తుల వెనుక దాక్కుని ప్రజలను మోసం చేసిన వారికే వార్డు అప్పగించాలా అంటూ ఆమె ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో అనురాధకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నాయకుడిగా కాదు, వార్డు బిడ్డగా వచ్చాను. సమస్యల పరిష్కారమే నా



అజెండా" అని ఆమె స్పష్టం చేస్తున్నారు. పార్టీ ఆదేశాలకు కాకుండా ప్రజల ఆవేదనకే తన ఓటు ఉంటుందని హామీ ఇస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానన్న అనురాధ ధీమా, నిజాయితీ వార్డులో కొత్త రాజకీయ చర్చకు తెరలేపింది. ఈ ఎన్నికల్లో పార్టీ రాజకీయాలకు చెక్ పెట్టి, స్వతంత్ర స్వరం గెలుస్తుందా అనే ఆసక్తి ఇప్పుడు మోత్కూర్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# జనరల్ స్థానాల్లో కూడా బీసీలను గెలిపించాలి

## గోడ పత్రికలు విడుదల చేసిన బీసీ జేఏసీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 09,( ప్రజాజ్యోతి ): ఈ నెల 11న జరిగే మున్సిపల్



ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాలబరిలో నిలబడిన బీసీలను గెలిపించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కోరారు. బీసీల ఓట్లు బీసీలకే వేయాలి అనే గోడ పత్రికను సోమవారం స్థానిక పూలే విగ్రహం వద్ద విడుదల చేశారు. అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో 50 శాతం పైగా బీసీలు ఉన్నారని జనరల్ స్థానాల్లో నిలబడ్డ బీసీలందరిని పార్టీలు చూడకుండా బీసీలా, కాదా అని చూడాలని అన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎక్కువ సంఖ్యలో బీసీలు కౌన్సిలర్ గా గెలిచి బీసీల ఆత్మ గౌరవాన్ని చాటాలని అన్నారు. ఇంకా ఎన్నిసంవత్సరాలు బానిసలుగాబతుకు దామని అన్నారు.మాజీ,ప్రస్తుత మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యేలు అంతా అగ్రకులాల వారేనని కనీసం మనం బీసీలం కౌన్సిలర్లుగా కూడా కాలేమా అని ప్రతి ఒక్క బీసీ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అగ్రకులాలకు లేని పార్టీల పట్టింపులు బీసీలకు ఎందుకు అని మనకు మనం ప్రశ్నించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ యువజన నాయకులు ఎస్పి నాయుడు, దాసరాజు శ్రీనివాస్, కే.కోటయ్య, శాంతిబాబు, గోవింద్, సాగర్, బాలునాయక్, జహంగీర్, కొండల్, సామియిల్, సతీష్, ఎల్లేష్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకంలో రికార్డు స్థాయిలో సోలార్ ప్యానల్ ఇన్స్టాలేషన్

## ప్రతిభావంతులకు అవార్డుల ప్రధానం

## సెవెన్ స్టార్ సోలార్ సంస్థకు మూడు అవార్డులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 9,(ప్రజా జ్యోతి): ప్రధానమంత్రి సూర్య ఘర్ లో భాగంగా అత్యధికంగా సోలార్ ప్యానళ్లను ఇన్స్టాల్ చేసి విశేష ప్రతిభ చూపిన లబ్ధిదారులు, అధికారులకు అవార్డులు ప్రధానం చేశారు.
ఈ మేరకు హైదరాబాదులో గ్లోబల్ ఎక్స్పోలో నిర్వహించిన సోలార్ మాన్యువల్ అవార్డుల ప్రధానోత్సవంలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సెవెన్ స్టార్ సోలార్ సంస్థ కు ఒక డైమండ్ రెండు సిల్వర్ అవార్డులు వచ్చాయి. ఇట్టి అవార్డులను తెలంగాణ ఎనర్జీ డైరెక్టర్ చక్రపాణి, ఐపీసీ డైరెక్టర్ నరసింహులు చేతుల మీదుగా సెవెన్ స్టార్ సంస్థ సీఈవో రావుల మల్లేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ...సోలార్ విద్యుత్ వినియోగంతో విద్యుత్ బిల్లుల భారం




తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని గృహాలకు సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి పథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సెవెన్ స్టార్ సంస్థ ప్రతినిధులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గులాబీ జెండాను గుర్తించాలి

## ఒకటో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మౌనిక హరీష్

ఆలేరు ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి ఓటర్లు గులాబీ జెండాను గుర్తుంచుకొని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఒకటో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మౌనిక హరీష్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఒకటో వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడప తిరుగుతూ ఓట్లను అడుగుతూ వార్డులో ఉన్న సమస్యలను





గుర్తించారు. గెలిపించినట్లయితే వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నేను విద్యావంతురాలని ఏ పనైనా చేయడానికి ముందుంటానని ముఖ్యంగా యువతకు ఉపాధి విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీళ్ల పల్లి కవిత, సరబు సంతోష్ , మల్లేశు, విజయ, సుమలత, పద్మ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ జిల్లా అధికారికి వినతి పత్రం అందజేసిన సర్పంచ్

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) ఆత్మకూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న డబుల్ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న మిషన్ భగీరథ



ఎయిర్ వాల్వులను తొలగించి పక్కకు అమర్చాలని కోరుతూ ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మిషన్ భగీరథ జిల్లా అధికారిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో ఈ ఈ కర్ణాకర్ కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్, రోడ్డు పనులు సజావుగా కొనసాగేందుకు ఎయిర్ వాల్వుల మార్పు అత్యవసరమని వివరించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆశీర్వాదం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కొండపాకని గూడెం గ్రామానికి చెందిన మేక



మల్లారెడ్డి ఉమా కుమార్తెలు – చైత్ర, రిషిక నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం స్థానిక శబరిగార్డెన్లో జరిగిన కార్యక్రమానికి మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్ల చలపతి రెడ్డి, మారం సత్తిరెడ్డి, జీడిమల్ల బిక్షం రెడ్డి పాల్గొన్నారు.

# త్వరలో మారబోతున్న పట్టణ రూపురేఖలు

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం**

**42 కోట్లతో తాగునీరు,రూ 20 కోట్లతో రోడ్ల నిర్మాణం**

**పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం**

**ప్రచారంలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి హామీ**

**హస్తం గుర్తుకే ఓటేయాలని ఓటర్లకు పిలుపు**

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి: నందికొండ మున్సిపాలిటీ లో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు,సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో ఎమ్మెల్యే నందికొండ మున్సిపాలిటీ 12 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఆలోచించి,అభివృద్ధికి పట్టం కట్టాలి కాంగ్రెస్ అభ్యర్థులను



అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, నాగార్జునసాగర్ పట్టణ రూపురేఖలు మారాయంటే అది మాజీ మంత్రి జానారెడ్డి గారి చలవేనని జయవీర్ రెడ్డి గుర్తు చేశారు, బీసీ రెసిడెన్షియల్ పాఠశాల,నాట్కో ఫార్మసీ, పాలిటెక్నిక్ కళాశాలఏర్పాటు,అంతర్జాతీయ స్థాయి బుద్ధవనం ప్రాజెక్ట్,బీసీ కాలనీ నిర్మాణం,పట్టణంలో ప్రధాన రహదారుల అభివృద్ధి అంతా జానారెడ్డి గారి హయాంలోనే జరిగిందని ఆయన పేర్కొన్నారు, అలాగే తన తండ్రి వేసిన అభివృద్ధి బాటలోనే నందికొండను మరింత సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు పట్టణ ప్రజల కోసం రాబోయే రోజుల్లో చేపట్టబోయే పనులను ఆయన వివరించారు,అమృత్ 2.0 పథకం



ద్వారా 42 కోట్ల తో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు,పట్టణమంతటా 20 కోట్ల తో నూతన సీసీ రోడ్ల నిర్మాణం,అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,పట్టణ ప్రజల అభ్యర్థన మేరకు పట్టణంలో ప్రజలను వేధిస్తున్న కోతుల నిర్మూలనకు త్వరలోనే ప్రత్యేక చర్యలు,చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు,ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ కొండ అన్నపూర్ణ,సీనియర్ నాయకులు తిరుమల కొండ మోహన్ రావు, 3వ వార్డు అభ్యర్థి గోడవర్తి రాజా ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు,మాజీ జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,వైస్ చైర్మన్ చంద్రశేఖర్, ఓబిసి నాయకులు జంగన్న,మైనార్టీ నాయకులు ముజీబ్,మత్స్యకారుల నాయకులు నాగరాజు,దేవుడు,నూకరాజు తాతారావు,రమణ,అప్పలరాజు,శ్రీను, ధనరాజు,వేణు,రోషన్,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 12 వార్డుల అభ్యర్థులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనరు.

## గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో అవసరాలు అడిగి తెలుసుకున్న సంగీత దిలీప్





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 9** ఇందల్వాయి మండల కేంద్రంలోని. గంగారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ సంగీత దిలీప్ ఉప సర్పంచ్ ధూమ గ్రామంలో ప్రతి వీధిని సందర్శిస్తూ అక్కడి సమస్యలు అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు ప్రతి వీధిలో ఏ ఏ సౌకర్యాలు అవసరమో గ్రామస్తులను అడిగి వివరాలు సేకరించారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీ సింగోటం మాట్లాడుతూ ఇంటి పన్ను నల్ల బిల్లు లాంటి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఇప్పటివరకు 90 శాతం పన్ను వసూల్ పూర్తి అయిందని మిగతా పదశాతం కూడా పూర్తి చేయిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గణేష్ బుజ్జి బాబు కారోబార్ శీను సాయిలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చడమే మా లక్ష్యం

– గ్రామ సర్పంచ్ గుండా సుజాత శ్రీనివాస్





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 9** ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ గుండా సుజాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ మినీ ట్యాంకులను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ సుజాత శ్రీనివాస్ అన్నారు. గన్నారం గ్రామానికి రెండు డ్వాక్రా మహిళ సంఘాలు మంజూరు కావడంతో డ్వాక్రా మహిళా సంఘాలు. సాంక్షన్ అవడంతో వాటిని నిర్మించుకోవాలని వాటికి తగు చర్యలు చేపట్టాలని సుజాత శ్రీనివాస్ అన్నారు అంగన్వాడి కేంద్రాన్ని కూడా నిర్మించాలని తీర్మానించారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో డ్రైనేజీ పనులు త్వరగా పూర్తిచేసి అక్కడ రాకపోకలు నిలిచిపోకుండా అంతరాయం కలగకుండా చూడాలని సుజాత శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా గ్రామంలో అవసరమైన చోట్ల సిసి రోడ్లు వేయించుకోవాలని అలాగే సిసి రోడ్లు ప్యాచ్ వర్క్ చేయించాలని తీర్మానించుకోవడం జరిగింది. ఈ గ్రామసభ పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో నిర్వహించుకుని ఇంటి పన్ను వసూళ్ల విషయంలో వస్తే 80% పూర్తయిందని పంచాయతీ సెక్రెటరీ అన్నారు ఈ కార్యక్రమంలో వాడు మెంబర్లు ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నెంబర్లు సాయిలు నరసయ్య గంగం భూదేవి లావణ్య మమత గణేష్ మంజుల రాజేందర్ మహేష్ నిఖిత సంతోష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### 8వ వార్డు గెలుపు దిశగా

## సుద్దపల్లి జయపాల గంగాధర్



**ఆర్మూర్, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉన్న అభ్యర్థి సుద్దపల్లి జయపాల గంగాధర్ గెలుపు దిశలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతాయన్న ఉద్దేశంతో వార్డు ప్రజలు అభ్యర్థిని గెలిపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డు సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు పేదలకు వరంగా మారినందున ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపు చూపుతున్నట్లు తెలిసింది. గత కొన్ని ఏండ్లు గా కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ముందుకు సాగుతున్న వారికి భారీ మెజారిటీ దక్కేందుకు అత్యధిక అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఉద్యమ నాయకుడు

– మల్యాల నర్సారెడ్డి ఎంఎన్ఆర్



**ఆర్మూర్, ఫిబ్రవరి 9(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పటణానికి చెందిన నిజామాబాద్ జిల్లా యువజన విభాగం నాయకులు, విద్యార్థి దశ నుండే ఉద్యమంలో పాల్గొన్న నాయకుడు మల్యాల నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి మూడు వందల మంది యువతతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా ఉన్న నర్సారెడ్డి జీవన్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అలాగే నర్సారెడ్డి తండ్రిగారి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు బబ్లూ, దినేష్, క్రాంతి పాల్గొన్నారు. చేరిన నాయకులు అరవింద్, వినయ్, తరుణ్, వంశీ, అజయ్, మోసిన్ తదితరులు ఉన్నారు.

## సిరికొండలో జీపీఓ కార్యాలయం ప్రారంభించిన తహసీల్దార్ రవీందర్ రావు




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 9 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిపిఓ కార్యాలయాన్ని తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా, సులభంగా అందించడమే లక్ష్యంగా ఈ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. గ్రామీణ ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు జిపిఓ కార్యాలయం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గంగాధర్, ఎంపీడీవో మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పరిపాలనను మరింత బలోపేతం చేయడంలో జిపిఓ కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. జిపిఓ కార్యాలయం ద్వారా వివిధ పరిపాలనా సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి పి ఓ మాణిక్యం స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మైలారం గ్రామంలో మహిళా సభ





**నిజామాబాద్ రూరల్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని మైలారం గ్రామంలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంస్థల ఆధ్వర్యంలో, మైగ్రేషన్ మల్టీ పార్ట్నర్ ట్రస్ట్ ఫండ్ కార్యక్రమంలో భాగంగా వాసన్ సంస్థ మహిళా సభను ఘనంగా నిర్వహించింది. గ్రామీణ మహిళలకు జీవనోపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ, ఉపాధి మార్గాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వాతావరణ మార్పులు వ్యవసాయం, పశుపోషణపై చూపే ప్రభావం గురించి విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా మేకల పెంపకం ద్వారా ఆదాయ వనరుల పెంపు, మేకల షెడ్ నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కూరగాయల సాగు ద్వారా కుటుంబ పోషణతో పాటు అదనపు ఆదాయం పొందే విధానాలు, సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యం వంటి అంశాలపై శిక్షణాత్మక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళా సంఘాలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని నిర్వాహకులు సూచించారు. అనంతరం నేషనల్ వర్కర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంశీ మాట్లాడుతూ, సురక్షిత వలస (సేఫ్ మైగ్రేషన్), ఉపాధి అవకాశాలు, చిన్న స్థాయి ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు ద్వారా స్థిరమైన జీవనోపాధి సాధించవచ్చని వివరించారు. వలస కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-1393 ద్వారా అవసరమైన సమాచారం, సహాయ సేవలు పొందవచ్చని మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మనోహర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రావు, వాసన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయ్ తోలాజీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారి సువర్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్, కార్యదర్శి తిరుపతి పాల్గొని మహిళలకు సూచనలు చేశారు. అలాగే నేషనల్ వర్కర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంశీ, వాసన్ సీఆర్పీ మనోహర్, గ్రామ సర్పంచ్ సదానంద్, సీసీ నర్సయ్య, సీఏ స్వరూప, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**మోర్తాడ్ ఫిబ్రవరి9 (ప్రజా జ్యోతి)** తెలంగాణ కేంద్ర రాష్ట్ర ట్రేడ్ యూనియన్స్ పిలుపులో భాగంగ మోర్తాడ్ మండల కేంద్రంలోట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయూక్త జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఏర్గట్ల మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి జి.కిషన్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్తక్క మాట్లాడుతూకార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 చట్టాలను ఈరోజు మనల్ని పరిపాలిస్తున్న కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వంవివిధ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులు 44 చట్టాలను సాధించుకుంటే నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం గత ఆరు సంవత్సరాల క్రితం కరోనా టైంలో పార్లమెంట్ సమావేశంలో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి ఆదాని అంబానీల కంపెనీలకు వివిధ ఫ్యాక్టరీల యజమానులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను యధావిధిగా కొనసాగించాలని ఫిబ్రవరి12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో వివిధ పరిశ్రమలో పనిచేస్తున్న, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చెయ్యాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సంఘాల నాయకులు కార్యకర్తలు దశరథ్ రాజమణి గజానంద్ నర్సయ్య,రాజేశ్వర్ మజీద్ ముత్తక్క గంగు రాంరెడ్డి చిన్నక్క సువర్ణ ముత్తన్న గంగారం రాజన్న రాజు తదితరులు పాల్గొన్నారు

# కాళీ ఉంది కబ్జా చెయ్

– కబ్జా చేసినా దాన్ని అమ్ముకో – గత పాలకుల పద్ధతి





**ధర్పల్లి: పిబ్రవరి/ 09 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గత 1994లో 2000సం/లో నిరుపేదలను గుర్తించి ప్లాట్లు ఇవ్వడం జరిగింది అక్కడ లబ్ధిదారులు తమ శక్తి కోలది ఇల్లు కట్టుకున్నారు పూర్తిగా ఏ రూపాయి లేని వారు అలాగే కట్టుకోలేక ప్లాట్లు ఇలా తయారు అయిపోయింది గుర్తుపట్టలేని స్థితిలోకి వచ్చింది వాటిని కబ్జాదారులు కన్నేసి కబ్జ చేయడం దాన్ని అమ్ముకోవడం వారి నిత్య పద్ధతిగా తయారైపోయింది నిరుపేదల ఇండ్ల, ప్లాట్లు అమ్ముకోవడం జరుగుతుంది కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. ఇదివరకు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అంటూ ధర్పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ముందుకు సాగుతుంది దాంట్లో భాగంగా ఈరోజు ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు కలిసి ఎన్టీఆర్ కాలనీలో పర్యటించారు వారి పర్యటనలో ఆశ్చర్యకరమైన విషయాలు కనిపించినవి అంతే కాకుండా ఒక ప్లాటు ఇల్లు ఉన్నవారు ఆక్రమించి మా పిల్లలు ఉన్నారు అంటూ ఒక వాదన తీసుకొస్తున్నారు మరి కొన్నారో కబ్జా చేసింద్రు వారి మాటలను తెలుస్తుంది ఏది ఏమైనా ఆక్రమించిన ప్లాట్లను గుర్తించాలని ధర్పల్లి ఎమ్మార్వో శాంత కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అది త్వరలో సర్వే నిర్వహించి నిజమైన లబ్దరులను గుర్తించాలి కాళీ ఉన్న ప్లాట్లను నిరుపేదలకు ఇవ్వాలని ఉద్దేశం కొద్దీ ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు వినయ్, శ్రావణ్, ప్రశాంత్, విజయ, అబ్దుల్ మజీద్, రాజు, సెక్రెటరీ శ్రీనివాస్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తాం: ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: ఆగస్టు, 9 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామ కుమ్మరి సంఘం సభ్యులు సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గ్రామంలో కుమ్మరి సంఘ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సంఘ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కుమ్మరి సంఘ భవనం నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ఉమ్మాజీ నరేష్‌తో పాటు కుమ్మరి సంఘ సభ్యులు పాల్గొని ఎమ్మెల్యేకు తమ సమస్యలను వివరించారు. సంఘ సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి భరోసా ఇచ్చారు.

## వికలాంగులకి శుభవార్త: ఉచితంగా పరికరాలు

**ధర్పల్లి :ఫిబ్రవరి/ 9 (ప్రజా జ్యోతి)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం వికలాంగులకు శుభవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-వికలాంగుల సంక్షేమ ప్రభుత్వంఈ పథకం కోసం వికలాంగులకు ఎలక్ట్రానిక్ త్రీ వీలర్ వాహనం కొరకు ఆన్లైన్లో అప్లికేషన్ మీసేవ లో చేసుకోవచ్చు వాటికి కావలసిన పత్రాలు ఆధార కార్డు జిరాక్స్, సదరం క్యాంప్ సర్టిఫికెట్, కులం సర్టిఫికెట్ ,ఆదాయ సర్టిఫికేట్, స్టడీ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజు ఫోటోలు, మొబైల్ ఫోన్ తీసుకుని ఫిబ్రవరి 10 వరకు మీ సేవకు వెళ్లి అప్లై చేసుకోవచ్చు మొబైల్ బ్యాటరీ సైకిల్ ,హైబ్రిడ్ వీల్ చైర్ ,అటాచ్మెంట్ వీల్ చైర్, లాప్టాప్, టాబ్లెట్, లాంటి వస్తువులు ఉచితంగా ఇవ్వబడుతుంది.




## కామారెడ్డి పట్టణం బిచ్కుందలో పోలీసుల భారీ 'ఫ్లాగ్ మార్చ్'

– నిర్భయంగా ఓటు వేయండి!
– ప్రలోభాలకు గురికావద్దు
– నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
– జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09. (ప్రజాజ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి భారీ 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహించారు. పట్టణంలోని శిశుమందిర్ స్కూల్ నుండి ప్రారంభమైన ఈ కవాతు న్యూ బస్ స్టాండ్, నిజాంసాగర్ రోడ్, బడా మసీద్, పాన్ చౌరస్తా, డెయిలీ మార్కెట్, బాంబే క్లాత్ స్టోర్, రైల్వే స్టేషన్ మరియు సిరిసిల్ల రోడ్డు మీదుగా రాజీవ్ పార్క్ వరకు కొనసాగింది. అదేవిధంగా, బాన్సువాడ డిఎస్పీ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలో కూడా పోలీసు బలగాలతో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎన్నికల వేళ ప్రజల్లో మరింత భద్రతాభావం పెంపొందించడం, నమ్మకాన్ని కలిగించడం మరియు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందనే సందేశాన్ని ఇవ్వడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించబడతాయని, ప్రజలు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం మరియు పోలీసులకు అందించే సహకారం అత్యంత కీలకమని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఎన్నికల నిబంధనల గురించి వివరిస్తూ, నేటి సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగుస్తుందని, ఆ తర్వాత అభ్యర్థులు లేదా మద్దతుదారులు ఎవరైనా ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది . సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు మరియు కీలక ప్రాంతాలు నిరంతరం సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని, ప్రతి కదలికను కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఏ చిన్న అవాంఛనీయ ఘటన జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. చివరగా, ఓటర్లు మద్యం, డబ్బు, బహుమతులు వంటి ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, అటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా అసత్య ప్రచారాలు చేయవద్దని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసి, ఫలితాలు వెల్లడయ్యే వరకు పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ భారీ ఫ్లాగ్ మార్చ్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, ఎస్హెచ్ఓ నరహరి, రూరల్ సీఐ రామన్ , వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా, బిచ్కుందలో జరిగిన కవాతులో బాన్సువాడ డిఎస్పీ విట్టల్ రెడ్డి, సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

– 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్య





**జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )** మున్సిపల్ పట్టణ పరిధిలో 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్య కడప కడపకు ప్రచారంతో ప్రజలను ఆప్యాయంగా అతుక్కుంటూ తమ ఓటు హస్తం గుర్తుకు వేయాలని అన్నారు. 8 వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని బలపరచాలని కాంగ్రెస్ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్య ను ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో 8వ వార్డు కమల్ దుర్గమ్మ విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ, హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వ హించారు. ఈ సభ్యునిర్భంగా దుర్గమ్మ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ముఖ్యంగా 8వ వార్డు సమస్యల పట్ల గత పాలకులు నిర్లక్ష్యం వహించారని మండి పడ్డారు. వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని సృష్టిం చేశారు. వార్డు ప్రజలు ఆశీర్వాదంతో గెలిపిస్తే 8వ వార్డు ఒక మోడల్ గా తీర్చు దిద్దుతానని అన్నారు. ప్రజలకి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేయాలని వీధి వీధికి మారుమోగించారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

– 24 వ వార్డు బీజేపీ అభ్యర్థి పాలెం కార్ పద్మ



**జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ 24వ వార్డులో బిజెపి అభ్యర్థి పద్మక్క గడపగడపకు మద్దతుగా ఎన్నికల ప్రచారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికలలో పాలెంకార్ పద్మ, బిజెపి అభ్యర్థులు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కరపత్రాలు మున్సిపాలిటీ పరిధిలోని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేసీ ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి గడప నుంచి కాలనీవాసులు మన ఓటు పద్మ బిజెపికి వేయాలని అరుపుల కేకులతో మారు మోగించారు . నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బిజెపి నిదానాలతో ముందుకు సాగారు.

# వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

– 400 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు, 50 మందికి ఉచిత కంటి అద్దాలు






**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 09** వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో తూప్రాన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంగీతతో పాటు సహాయకులు జీ. వీర్ కుమార్ పాల్గొని సమగ్రంగా పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం సుమారు 50 మంది విద్యార్థులకు దృష్టిలోపాలు ఉన్నట్లు గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్యం -- పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పిల్లలు ప్రతిరోజూ స్నానం చేయాలని, భోజనం చేసేముందు చేతులు శుభ్రంగా కడుగుకోవాలని, నివసించే పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ఖేడ్ మున్సిపల్ పీఠం పైన గులాబీ జెండా ఎగరవేస్తాం

– జోరుగా ఇంటింటి ప్రచారం
– కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
– మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి













**నారాయణఖేడ్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పీఠం పైన గులాబీ జెండా ఎగరవేస్తాం అని, జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి సంయుక్తంగా తెలిపారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 11,14వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరరు. 11వ వార్డు అభ్యర్థిగా వర్ష నగేష్ కారు గుర్తుకు. 14వ వార్డు అభ్యర్థిగా అమ్రిన్ ముజామిల్ కారు గుర్తుకు. ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణఖేడ్ పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో నేను ఎమ్మెల్యేగా ఉ న్నప్పుడు గల్లి గల్లికి సిసి రోడ్లను, ప్రతి ఇంటికి తాగడానికి నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటిని అందించిన ఘనత మాకే దక్కుతుందని తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, ఆక్సిజన్ పార్క్, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశామని తెలిపారు.

# ఇండ్ల స్థలాలు గుంజుకునే ప్రయత్నం ఆపాలి

– ప్రజలకు అన్యాయం జరిగితే ఏ పోరాటానికైనా సిద్ధం – సబ్ కలెక్టర్కు/కలెక్టర్కు వినతిపత్రం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





**నారాయణఖేడ్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** పేద ప్రజల ఇండ్ల స్థలాలు గుంజుకునే ప్రయత్నం ఆపాలని, ప్రజలకు అన్యాయం జరిగితే ఎ పోరాటానికైనా సిద్ధం అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సబ్ కలెక్టర్ ఉమా హారతి గారికి ఇండ్ల పట్టలు పొందిన లబ్ధిదారులతో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు అన్యాయం జరిగితే ఎ పోరాటానికైనా సిద్దామని తెలిపారు. ఇది ప్రజా పాలన కాదు నిరుపేదల కు అన్యాయం చేసే పాలన అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల ఇంటి స్థలాలను లాక్కుంటున్నరని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. కంగ్టి మండలం దామరగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి 188 మందికి ఇచ్చిన ఇంటి స్థలాలను ఈ కాంగ్రెస్ నాయకులు గతంలో ఆ భూమిని ప్రభుత్వానికి అమ్మిన కాంగ్రెస్ నాయకుడికి అప్పగించాలనే కుట్రలో భాగంగా నిరుపేదలకు అన్యాయం చేస్తూ కాంగ్రెస్ నాయకుని కడుపు నింపడానికి వీరి కమిషన్ కోసం నిరుపేదలైన దామరగిద్ద ప్రజల ఇండ్లను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని, దీనికి నిరసనగా నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన లబ్ధిదారులతో కలిసి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మరియు ఎంపీ కాంగ్రెస్ నాయకుల లబ్ధి కోసం చేస్తున్న ప్రయత్నం విరమించుకోవాలన్నారు. నాయకుల కడుపు నింపే దానికోసం నిరుపేదలైన 188 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు అన్యాయం చేయకూడదన్నరు. గతంలో ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలను దుర్మార్గంగా లాక్కుని ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ ఇంటి స్థలాలను లబ్ధిదారులకు ఈ నిరుపేదలకు దక్కేవరకు నేను ఎంతవరకైనా వెళ్లి ఏ పోరాటమైన చేయడానికి సిద్ధంగా ఉన్నానని వారికి ఇప్పించే వరకు ఉభేక్షించే ఫసక్తేలేదని వారికోసం పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషన్ రావు, శంకర్,మాజీ సాయిలు, ఉప సర్పంచ్ సుభాష్,మాజీ ఉప సర్పంచ్ సాయిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు మారుతి,రాములు,కుమ్మరి శంకర్, లబ్ధిదారు లక్ష్మీ బాయి,బలవ్వ, సావిత్రి,నిర్మల, సాయిలు, మైముద్, గుండన్న,పండరి,శంకర్ తదితరులు ఉన్నారు.

# మెదక్ ప్రజలను మంచి తనంతోనే గెలవాలి

- రేవంత్ రెడ్డికి జైలు శిక్ష తప్పదు
- ఫోరెన్సిక్ ల్యాబ్ దగ్ధం చేయించిన ఘనుడు రేవంత్ రెడ్డి
- సిఎంకు మెదక్ వచ్చేందుకు ముఖం లేదు
- మెదక్ కార్నర్ మీటింగ్ లొ మాజీ మంత్రి హరీష్ ధ్వజం









**మెదక్ ప్రతినిధి ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి కి జైలు శిక్ష తప్పదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మెదక్ రామదాస్ చౌరస్తా వద్ద ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫోరెన్సిక్ ల్యాబ్ జరిగిన అగ్ని ప్రమాదం వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డికి త్వరలోనే జైలు శిక్ష ఖాయమన్నారు. జైలుకు పోయే సమయం దగ్గరకు వచ్చినందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైదరాబాద్ లో ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేశాడన్నారు. పోలీసుల సహకారంతో ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. హైదరాబాద్ లో పేదల బతుకులు కూల్చి, జైలుకు పోకుండా ఉండేందుకు సాక్ష్యాలను మాయం చేశాడని ఆరోపించారు. రేవంతు డైరెక్షన్ లోనే పోలీసులు ఈ దహన కాండ జరిగినదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు చేసింది గుండు సున్నా అన్నారు. మిర్యాలగూడ, భూపాలపల్లి, నిజామాబాద్ పోయిందు ముఖ్యమంత్రి కి మెదక్ కు వచ్చేందుకు ముఖం లేదన్నారు.మెదక్ ప్రతినిధి : ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి కి జైలు శిక్ష తప్పదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మెదక్ రామదాస్ చౌరస్తా వద్ద ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫోరెన్సిక్ ల్యాబ్ జరిగిన అగ్ని ప్రమాదం వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డికి త్వరలోనే జైలు శిక్ష ఖాయమన్నారు. జైలుకు పోయే సమయం దగ్గరకు వచ్చినందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైదరాబాద్ లో ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేశాడన్నారు. పోలీసుల సహకారంతో ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. హైదరాబాద్ లో పేదల బతుకులు కూల్చి, జైలుకు పోకుండా ఉండేందుకు సాక్ష్యాలను మాయం చేశాడని ఆరోపించారు. రేవంతు డైరెక్షన్ లోనే పోలీసులు ఈ దహన కాండ జరిగినదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు చేసింది గుండు సున్నా అన్నారు. మిర్యాలగూడ, భూపాలపల్లి, నిజామాబాద్ పోయిందు ముఖ్యమంత్రి కానీ మెదక్ కు వచ్చేందుకు ముఖం లేదన్నారు.

**బిల్లులు రావని బెదిరింపులు**

రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్ బెన్ఫిట్స్ లేవు, అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేసిండన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ పిలల చదువులను ఆగం చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని దగా చేసిండన్నారు. రెండు లక్షల ఉద్యోగాలని నిరుద్యోగులను కూడా మోసం చేసిన ఘనుడు. రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ వాళ్లను గెలిపించుకోకుంటే బిల్లులు రావని బెదిరిస్తున్నరట మెదక్ లో నీ పిట్ట బెదిరింపులకు, చిల్లర బెదిరింపులకు భయపడరన్నారు. బిల్లులు మీ జేబుల నుంచి ఇస్తున్నారా? మీ జాగిరా? బరాబర్ బిల్లులు వస్తయి, కొట్లాడి సాధించుకుంటమ న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పేదలకు రూ. 60 వేలు బాకీ పడ్డారని, అవి ఇచ్చి ఒట్లు అడగాలని చెప్పారు. మెదక్ జిల్లా తెచ్చింది కేసీఆర్, మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, రోడ్లు, భవనాలు ఇలా అనేక సంక్షేమ పథకాలను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ మోసానికి గుణపాఠం చెప్పాలని కోరారు.

**మల్కాజీ గిరి గుండాలతో రౌడీయిజం.**

మల్కాజీ గిరి గుండాలతో మెదక్ లో రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. మెదక్ ప్రజలు బెదిరిస్తే భయపడరని, మంచి తనంతోనే గెలవాలన్నారు. బెదిరింపులకు పాల్పడితే ఇక్కడి ప్రజలకు బెదరని చెప్పారు. మెదక్ ప్రజలను గెలవాలంటే ఒక్క మంచితనం తోనే సాధ్యమని, బెదిరింపులకు భయపడేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, శేరి సుభాష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి జగపతి, మల్లికార్జున్ గౌడ్, తిరుపతి రెడ్డి, కృష్ణా రెడ్డి, సురేందర్ గౌడ్ తో పాటు బీ ఆర్ ఎస్ అభ్యర్థులు, నేతలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు రామదాసు చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది




**సిద్దిపేట, ఫిబ్రవరి 09, (ప్రజాజ్యోతి):** రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా సత్తాను చాటుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరీశ్ రావు తనను తాను సీఎం స్థాయిలో ఊహించుకుంటూ సిద్దిపేట ప్రజలను పట్టించుకోకుండా ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం దురదృష్టకరమన్నారు. సిద్దిపేటలో ఒక్కరికి కూడా శాశ్వత ఉపాధి కల్పించలేని ఆయనకు ఇక్కడి ప్రజలు బుద్ధి చెప్పినా మార్పు రావడం లేదని విమర్శించారు. సిద్దిపేటను 50 ఏళ్లుగా మామ-- అల్లుళ్లు పాలించారని, ఈ దీర్ఘకాల పాలనలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన తప్పులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు తీవ్రంగా నష్టపోయారని, గజ్వేల్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన హరీశ్ రావుపై అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. మున్సిపాలిటీల అభివృద్ధికి అవసరమైన బడ్జెట్ కేటాయింపుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించిందని పూజల హరికృష్ణ ఆరోపించారు. దీనికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోనే ప్రతి నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. రానున్న సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన, కొద్ది రోజుల్లోనే ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగురవేసి బలమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ అభివృద్ధి కోసం మంత్రి వివేక్ చొరవతో 18 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించుకున్నామని, త్వరలోనే ఆయన చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపడతామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలు సిద్దిపేట ప్రజలకు మార్పు కావాలనే సంకేతమని, ఆ మార్పుకు కాంగ్రెస్ పార్టీనే ప్రత్యామ్నాయమన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**కొండపాక ఫిబ్రవరి 9 (ప్రజాజోతి):**–అక్రమంగా మద్యం వ్యాపారం, సిట్టింగ్ లతో పాటు బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని



కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. కొండపాక మండలం వెలికట్ట శివారులో నిర్వహిస్తున్న బెల్ట్ షాపు ను ఈనెల ఐదున సిపి దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అట్టి దుకాణాన్ని సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు కలిసి బెల్ట్ షాప్ ను సీజ్ చేశాడు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దాబాలలో మద్యం విక్రయించినా, సిట్టింగ్ ఏర్పాటు చేసినా, బెల్టు షాపులు నిర్వహించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అమ్మ గెలుపు కోసం కుమారుల ప్రచారం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 09( ప్రజాజ్యోతి న్యూస్)** నియోజకవర్గ సంగారెడ్డి పట్టణ పరిధిలోని 35 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బంగారు సిరి వెన్నెల కృష్ణ ను బ్యాట్ గుర్తు ఫై ఓటు వేసి గెలిపించాలనీ కుమారులు ప్రచారం నిర్వ హించారు. సోమవారం సంగారెడ్డి పట్టణం ప్రశాంత్ నగర్ కాలనీలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా 35 వ వార్డు అభ్యర్థి బంగారు సిరి వెన్నెల కృష్ణ కు మద్దత్తుగా కుమారులు బంగారు వివాన్, బంగారు విహాన్ మాట్లాడుతూ మా అమ్మకు బ్యాట్ గుర్తు ఫై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించి వార్డు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

## పిఆర్ టియు ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్న ఉపాధ్యాయులు





**పరిగి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** ప్రోగ్రెసివ్ రికాగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్ టియు) అంటే సమస్యల సాధన ధ్యేయంగా ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం పనిచేస్తున్న సంఘమని పిఆర్ టియు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి అమర్నాథ్ అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గ స్థాయిలో టీచర్స్ కాలనీ లోని పిఆర్ టియు సంఘ భవనము ఆవరణలో పరిగి మండల పిఆర్టియు అధ్యక్షులు డి బుగ్గయ్య అధ్యక్షతన పిఆర్ టియు ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పిఆర్ టియు వ్యవస్థాపకులైన సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పిఆర్ టియు పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్ టియు నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిన చరిత్ర పిఆర్ టియు సంఘానికి ఉందని ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించడంలో ముందుందని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను పలువురిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు మండల గౌరవ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శి వి రాకేష్ పిఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సి రామాంజనేయులు, ఎస్ వెంకటయ్య, జి గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్, శ్రీశైలం, పరిగి దోమ కుల్కచర్ల, పూడూరు బొమ్మరేస్పేట్ మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక



**కాప్రా జవహర్ నగర్ జనవరి 9 (ప్రజా జ్యోతి) :** చాత్తాద శ్రీ వైష్ణవ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నూతనంగా బాలాజీ నగర్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా వకుళ భరణం లక్ష్మణాచారి, ఉపాధ్యక్షులుగా విజయపురి కృష్ణమూర్తి, రాధవరం అర్చన, కార్యదర్శిగా, హరిపురి వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శిగా పరాంకుశం మంగ, సాంప్రదాయ కార్యదర్శిగా, హరిపురి అనిల్, కోశాధికారిగా, తిరునగరి సింహాచలం ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గ సభ్యులకి చాత్తాద శ్రీ వైష్ణవ బంధువులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ స్టేట్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం నుండి వచ్చి ఎన్నికలు నిర్వహించిన వకుళ భరణం భాస్కర్ కి నూతనంగా ఎన్నుకోబడ్డ బాలాజీ నగర్ శాఖ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాత్తథ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్



**కాప్రా జవహర్ నగర్ జనవరి 9 (ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ బిజెపి నాయకులు పానుగంటి బాబు సాయిబాబా గుడి కమాన్ దగ్గర డ్రైనేజీ సమస్యను దగ్గరుండి పారిశుద్ధ కార్మికులతో చేయించి పదవి కాలం ముగిసిన ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని నిరూపించుకున్నారు. ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొనే సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే అధికారులతో చెప్పి చేయిస్తానని తెలిపారు.

## హయత్ నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మిదాని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నందు నూతన సీ.సీ.రోడ్లు, డ్రైనేజీ, పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. ఇంకా కొన్ని,కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు కోసనం వెంకట్ రెడ్డి,కాలనీ ఉపాదక్షులు కృష్ణ,సెక్రటరీ ముస్తాఫా,కోశాధికారి రమేష్ రెడ్డి,సుధీర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,అంజయ్య గౌడ్,జంగారెడ్డి,తిరుమల రెడ్డి,గోపాల్ రెడ్డి,నర్సింహా,సత్యనారాయణ,రాజశేఖర్ రెడ్డి,డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో మునిసిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు

- సభలు ర్యాలీలు రోడ్ షోలు నిషేధం - డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినా చర్యలు
- జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో నేటి సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ప్రచారం ముగిసిన వెంటనే సైలెన్స్ పీరియడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ సమయంలో బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు వంటి అన్ని ప్రచార కార్యక్రమాలు నిషేధమని తెలిపారు. అలాగే సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ మాధ్యమాల ద్వారా కూడా ఎన్నికల ప్రచారం చేయరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు, అక్రమ మద్యం, నగదు పంపిణీ, బెదిరింపులు వంటి చర్యలపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు.

# వికారాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సెలవులు

- ఫిబ్రవరి 11న పోలింగ్ ఉద్యోగులకు చెల్లింపు సెలవు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలకు జరగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల--2026 నేపథ్యంలో పలు తేదీల్లో సెలవులు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం ఫిబ్రవరి 11 (బుధవారం) పోలింగ్ జరగనుంది. ఈ సందర్భంగా పోలింగ్ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు ప్రజా సెలవు ప్రకటించారు. అదేవిధంగా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఫర్మ్‌లు, సంస్థానాలకు చెల్లింపు సెలవు (పెయిడ్ హాలిడే) అమలు చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 10న పోలింగ్‌కు ముందురోజు, ఎన్నికల ప్రాంతాల్లోని మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటించారు. ఫిబ్రవరి 13న కౌంటింగ్ దినాన, ఓట్ల లెక్కింపుకు వినియోగించే భవనాలకు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ 1881 ప్రకారం స్థానిక సెలవు వర్తిస్తుందని తెలిపారు. ఈ సెలవులు యు ఎల్ బి ఎన్నికలు--2026కు సంబంధించిన ఎన్నికల ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ ఆదేశించారు.

# ఎల్లవేళలా అందుబాటులో ఉండే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి - డాక్టర్ మెతుకు ఆనంద్







**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం గుడుపల్లి (7వ వార్డు), మద్గుల్ చిట్టెంపల్లి (8వ వార్డు), ఎన్నెపల్లి (3వ వార్డు) ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వికారాబాద్ పట్టణ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులు గత రెండేళ్లుగా ప్రజల సమస్యలపై ఏనాడైనా స్పందించారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపికి వేసే ఓటు పరోక్షంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చినట్లేనని వ్యాఖ్యానించారు. కేసిఆర్ పాలనలోనే వికారాబాద్ జిల్లా ఏర్పడిందని, జిల్లా ఏర్పాటుతో ప్రజల ఎన్నో సమస్యలు పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లాను తీసేయాలనే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. జిల్లా రద్దయితే మళ్లీ చిన్న పనులకైనా హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలనతో ప్రజలు నష్టపోయారని, అందుకే రాష్ట్రంలో మళ్లీ కేసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఆ మార్పు ఈ మున్సిపాలిటీ ఎన్నికల నుంచే ప్రారంభిద్దామని, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని డాక్టర్ మెతుకు ఆనంద్ కోరారు.

# ఫిబ్రవరి 12. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఐఎఫ్ టియు జిల్లా నాయకులు బి మల్లేష్ కార్మిక వర్గానికి పిలుపు




**పరిగి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబరు కోడులను రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్ టియు జిల్లా కమిటీ చే పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టియు) పరిగి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 సమ్మె వాల్ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టియు జిల్లా నాయకులు బి మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. విరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడులను తీసుకువస్తుందని అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు, జె .శివకుమార్, కె. నర్సిములు, ఏం. వెంకటేష్, జి.ఆనందం, కె.అంజిలయ్య, ఏం.వెంకటయ్య, ప్రకాష్, శేరి కృష్ణ, పరిగి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాప్రాలో వైద్య శిబిరం



**కాప్రా, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీపై పరిశోధనను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో భారత్ ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కాప్రాలో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. మైసూరులోని జె.ఎస్.ఎస్ ఆసుపత్రి, జె.ఎస్.ఎస్ మెడికల్ కాలేజ్, జె.ఎస్.ఎస్ ఉన్నత విద్యా పరిశోధనా అకాడమీ సహకారంతో ఈ శిబిరం జరిగింది. డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీగా నిర్ధారణ అయిన పిల్లలు, వారి తల్లులు శిబిరంలో పాల్గొని పరిశోధనలో భాగంగా రక్త నమూనాలు అందజేశారు. ఈ నమూనాలను జీవ సూచికల గుర్తింపు పరిశోధన కోసం వినియోగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీని ద్వారా వ్యాధిపై అవగాహన పెంచడం, నిర్వహణలో మెరుగైన విధానాలు అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వైద్య పరిశోధనతో పాటు ఈ శిబిరం బాధిత కుటుంబాలు పరస్పరం కలుసుకొని అనుభవాలు పంచుకునే వేదికగా నిలిచింది. అనుభవం గల తల్లిదండ్రులు కొత్తగా సమస్యను ఎదుర్కొంటున్న వారికి ధైర్యం, మార్గనిర్దేశం అందించారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన రోగులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సేవకులకు భారత్ ఎండీ ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సువేత, రితికా చోర్డియా, తన్మయి, చరణ్, సాయి అనురాగ్, సుప్రజ నమాల, రమేష్ యాదవ్, ఆశ్రిత గంటి, మహేశ్రీ అయ్యగారి, సహితి వడ్లమాని, ప్రణతి కర్ర, పల్లవి నాగలక్ష్మి ఆలూరి, నవ్య ఈగా, వెంకట్ రెడ్డి, నదీర్ అమాన్, మహేశ్ ఈగా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్



**చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి) :** అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మున్సిపల్ ను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి రైతుల పక్షపాతి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటింటికి సన్న బియ్యం యువతకు ఉద్యోగాలు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పామెన వార్డులో ప్రజా సేవే లక్ష్యంగా వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ధవల్గారి గోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. చేవెళ్ల మున్సిపల్ లో 18 కౌన్సిలర్ స్థానాలను గెలిచి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## కేజిబివి పూడూర్‌లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం







**పరిగి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం చెంగోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేజిబివి పూడూర్ లో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఇంచార్జ్ నర్సిములు, కేజిబివి ఎస్.ఓ. ఫాతిమా సమక్షంలో విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100 డయల్ సేవలు, షీ టీం హెల్ప్‌లైన్ నెంబర్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా నివారణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై అవగాహన (హెల్ప్‌లైన్ నం: 1930) వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేజిబివి పూడూర్ ప్రిన్సిపాల్ ఫాతిమా తోపాటు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీటీం సభ్యులు సావిత్రి, శోభ పాల్గొన్నారు.

## మీ అమూల్యమైన ఓటు నాకే వేయాలి

- ఓటర్లను కోరుతున్న అభ్యర్థి శ్రీకాంత్
- వార్డు అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం
- 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్లాపూర్ శ్రీకాంత్






**తాండూరు ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి :** తాండూరు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు ప్రజలందరూ కూడ మంచి మనసుతో ఆలోచించి 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి అల్లాపూర్ శ్రీకాంత్ ప్రజలను కోరారు. సోమవారం రోజు వార్డులోని ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి నిర్ణయం తీసుకునేటప్పుడు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పదవ వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకంతో తనకు మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన ఎంతోమంది మాయమాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో పదవ వార్డు ప్రజలందరూ కూడా తనపై నమ్మకంతో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కాప్రా సర్కిల్‌లో 10 కమర్షియల్ షటర్స్ ఓపెన్ పబ్లిక్ ఆక్షన్ నిర్వహించాలి..

- జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం
- స్థానికుల డిమాండ్..




**కాప్రా, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి) :** కాప్రా సర్కిల్ పరిధిలోని డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్‌లో ఉన్న జై జవాన్ కాలనీలోని 10 కమర్షియల్ షటర్స్‌ను జిహెచ్ఎంసి నిబంధనల మేరకు టెండర్ ప్రక్రియ ద్వారా ఓపెన్ పబ్లిక్ ఆక్షన్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఇవి సుమారు 12 సంవత్సరాల క్రితం అప్పటి శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి నిధులతో నిర్మించినవని తెలిపారు. ఈ షటర్స్ ద్వారా గత 12 ఏళ్లుగా నెలకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఆదాయం రావాల్సి ఉండగా, దాదాపు రూ.కోటి వరకు జిహెచ్ఎంసికి నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి అధికారులు గత సంవత్సరం జూన్ మాసంలో నిబంధనల ప్రకారం షటర్స్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. అయితే అప్పటి నుంచి ఆరు నెలలుగా షటర్స్ మూతపడి ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ తీర్మానం నంబర్ 236 ప్రకారం డిసెంబర్ న టెండర్ ద్వారా ఓపెన్ పబ్లిక్ ఆక్షన్ నిర్వహించాలని ఆదేశాలు జారీ అయినందున, జిహెచ్ఎంసి రూల్స్‌లోని రిజర్వేషన్ నిబం ధనలను అనుస రించి వెంటనే ఆక్షన్ నిర్వహించి ప్రభుత్వ ఆదాయం పెంచా లని స్థానికులు అధికారులను కోరుతున్నట్లు ఫిర్యాదులో తెలిపారు.

# వార్ వన్ సైడే..

**66 డివిజన్లలో 45 స్థానాలు బీజేపీవే**
**కరీంనగర్ ప్రజల రక్షణ కవచం నేనే**
**బీజేపీకి ఓటేయకపోతే ఐదేళ్లు నష్టమే**
**కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 9( ప్రజాజ్యోతి): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోరు పూర్తిగా



ఏకపక్షంగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 66 డివిజన్లకు గాను బీజేపీ 45 స్థానాలను కైవసం చేసుకోవడం తథ్యమని స్పష్టం చేశారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కరీంనగర్ ప్రజల రక్షణ కవచంగా నిలిచి భూకబ్జాలు, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల ప్రచార చివరి రోజున కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి, చింతకుంట ప్రాంతాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. 2వ డివిజన్ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్, 3వ డివిజన్ అభ్యర్థి సాధినేని లావణ్య, 14వ డివిజన్ అభ్యర్థి గుంజేటి శివకుమార్, 15వ డివిజన్ అభ్యర్థి సోమిరెడ్డి కరుణలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశాల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్ విఠల్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.తీగలగుట్టపల్లి సభలో బండి సంజయ్ మాట్లాడుతూ, ఆర్వోబి పనులు ఆలస్యం కావడానికి కాంగ్రెస్ పార్టీనే మొదటి దోషి అని ఆరోపించారు. నాలుగేళ్ల కిందటే రూ.110 కోట్లను మంజూరు చేయించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వకుండా ఆలస్యం చేసిందన్నారు. చివరకు కేంద్రం సేతుబంధు పథకం కింద రూ.154 కోట్లు మంజూరు చేయించడంతో పనులు మొదలయ్యాయని తెలిపారు. ఎన్నికల తర్వాత ఆర్వోబి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను రూ.29 కోట్లతో ఆధునీకరించామని, తీగలగుట్టపల్లి నుంచి ఎస్ఆర్ఆర్ కాలేజీ వరకు రోడ్డును విస్తరించి కొత్త రహదారి వేశామని తెలిపారు. అమృత్ 2.0 కింద రూ.132 కోట్లతో తాగునీటి పైపులైన్ పనులు జరుగుతున్నాయని, స్మార్ట్ సిటీలో రోడ్డు, లైటింగ్ సదుపాయాలు బీజేపీ చొరవతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. చింతకుంట పరిధిలో అమృత్ నిధులతో రూ.32 కోట్ల పనులు జరుగుతున్నాయని, రాంనగర్ నుంచి చింతకుంట వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. పద్మానగర్ అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధాన కారణమని, బీజేపీ మేయర్ గెలిచిన వెంటనే పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.డ్రగ్స్ విక్రయాలతో పిల్లల జీవితాలను నాశనం చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకుంటామని బండి సంజయ్ హెచ్చరించారు. డ్రగ్స్ విక్రేతల సమాచారం పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూకబ్జాలను పూర్తిగా అరికడతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభివృద్ధి కాదు, మత రాజకీయాలు చేస్తోందని, ఎంఐఎంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ గెలిస్తే మేయర్ పీఠం ఎంఐఎంకే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ అవినీతి, భూదందాలకు కేంద్రంగా మారిందని విమర్శించారు.ఈసారి వార్ వన్ సైడే. ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. పైసల సంచులు తీసుకొచ్చే పార్టీలను నమ్మవద్దు. మీ ఓటును అమ్ముకోకండి. బీజేపీకి ఓటు వేయకపోతే ఐదేళ్లు నరకయాతన తప్పదు" అని బండి సంజయ్ హెచ్చరించారు.కరీంనగర్ అభివృద్ధి కొనసాగాలంటే మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించాలని ప్రజలను కోరారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ఘోర వైఫల్యం

**బీజేపీ-బీఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందం**
**ఉమ్మడి కరీంనగర్‌లో ఫార్వర్డ్ బ్లాక్ మెజారిటీ సీట్లు గెలుస్తుంది**
**ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 9( ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి బందారి శేఖర్, జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పాల్గొన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజల కోసం ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే బీజేపీ నేత బండి సంజయ్ కార్పొరేషన్‌కు ఎన్ని నిధులు తీసుకొచ్చారో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ ఎస్ లోపాయి కారి ఒప్పందం ఉందని



ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్మార్ట్ సిటీ పేరుతో భారీ అవినీతి జరిగిందని, ఆ దోపిడీని ప్రజలు ప్రత్యక్షంగా చూశారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగడానికి వస్తే ప్రజలు ప్రశ్నించాలని, తగిన విధంగా స్పందించాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 132 డివిజన్లలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో కనీసం 20 సీట్లు గెలుస్తామని నేతలు స్పష్టం చేశారు. ప్రజలు సరైన ఆలోచనతో సింహం గుర్తుపై ఓటు వేసి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ ఎన్నికల్లో అవినీతి పార్టీలను నీలదీసి, నిజమైన ప్రత్యామ్నాయంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# అందరించండి... ఆశీర్వదించండి

**26వ వార్డ్ బీజేపీ అభ్యర్థి అమర్ష లక్ష్మి రాజం గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం**

వేములవాడ, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని 26వ



వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మామిండ్ల అమర్ష లక్ష్మి రాజం గెలుపే ధ్యేయంగా ప్రచారాన్ని ఉధృతం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన సోమవారం, వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం, గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు కోరారు. కోవిడ్ కాలం నుంచే ప్రజల మధ్యే ఉంటూ బీజేపీ కార్యకర్తగా సేవలు అందించానని, అందరూ తన కుటుంబ సభ్యుల్లానేనని అమర్ష లక్ష్మి రాజం తెలిపారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామన్న ఆదేశాలతో, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో ప్రజల ముందుకు వచ్చానని చెప్పారు. తాను ఈ వార్డ్ ఇంటి బిడ్డనని, మున్సిపల్ కార్పొరేషన్‌కు పంపితే ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. వార్డ్ అభివృద్ధిపై హామీలుతాను గెలిస్తే 26వ వార్డ్ అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు.ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వ రుసుములు తప్ప అదనపు ఖర్చులు లేకుండా పర్మిషన్లు ఇప్పిస్తానని, వారానికి ఒకసారి మురుగు కాలువలు శుభ్రం చేయిస్తానని చెప్పారు. కుల సంఘ భవనాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని, ప్రతి మూడు నెలలకు ఒకసారి వార్డ్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు వేసినా, గెలిచిన తర్వాత పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా



అందరినీ కలుపుకొని పనిచేస్తానని అమర్ష లక్ష్మి రాజం స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ బండి సంజయ్ స్వంత నిధులతో 20 వేల స్కూల్ సైకిళ్లు పంపిణీ చేయడం, 12,292 మంది పేద విద్యార్థులకు 10వ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించడం బీజేపీ ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు.ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, దేశాభివృద్ధి కోసం ప్రధాని నాయకత్వాన్ని బలపర్చాలని, బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అమర్ష లక్ష్మి రాజం ప్రజలను కోరారు.

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల సత్తా..

సుల్తానాబాద్, ఫిబ్రవరి 09 ( ప్రజా జ్యోతి ): సుల్తానాబాద్‌లోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో అద్భుత ప్రతిభను కనబరిచి ఘన విజయం సాధించారు. ఆదివారం హైదరాబాద్‌లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు వివిధ



విభాగాల్లో బహుమతులు గెలుచుకుని పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు.ఈ పోటీల్లో ఎం.కృతిక (3వ తరగతి) జూనియర్ విజువలైజేషన్ కేటగిరీలో ఛాంపియన్ అవార్డుతో మొదటి స్థానం, ఎం. రితన్య (6వ తరగతి) సీనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం, హన్విక (5వ తరగతి) సీనియర్ అబాకస్ రైజింగ్ స్టార్ విభాగంలో నాలుగో స్థానం,మాన్విత (1వ తరగతి) స్టార్ జూనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల ఈ ఘనత పాఠశాల స్థాయిని మరింత పెంచిందని పాఠశాల హర్షం వ్యక్తం చేశారు.నిరంతర శిక్షణ, క్రమశిక్షణ, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను ప ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలతో పేదలకు భరోసా

- బిఆర్ఎస్ హయాంలో మాటలే గ్యారంటీలు
- బీజేపీ పాలనలో పెరిగిన బంగారం–వెండి ధరలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 9( ప్రజాజ్యోతి): కరీంనగర్ నగరంలో బీజేపీ ప్రభుత్వ విధానాలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ పాలనలో బంగారం, వెండి ధరలు రోజురోజుకీ పెరిగిపోతూ పేదవాడు అర తులం బంగారం కూడా కొనలేని పరిస్థితి నెలకొందన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి ఆకుల నర్మదా నర్సయ్య, రవీందర్ లకు మద్దతుగా వినాయక నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ



ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ— గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తూ, కుటుంబ సభ్యుల పేర్లు జతచేసి ప్రతి వ్యక్తికి ఆరు కేజీల సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంపు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, వంటి సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. ఇల్లు లేనివారికి తప్పకుండా ఇళ్లు కాంగ్రెస్‌కు ఓటేస్తే మరింత బాధ్యత ఆకుల నర్మదా నర్సయ్య, రవీందర్ లకు ఓట్లు వేసి గెలిపిస్తే ఇల్లు లేని నిరుపేదలకు తప్పకుండా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలతో పాటు ప్రజలకు ఇంకా మరిన్ని సేవలు అందించాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని మంత్రి తెలిపారు.బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యం పెరుగుతున్న బంగారం, వెండి ధరలతో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పేదల దగ్గర దోచుకుని పెద్దలకు పంచిపెట్టడమే బీజేపీ సిద్ధాంతంగా మారిందని ఆరోపించారు.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలబడి మరింత బలం ఇవ్వాల్సిన అవసరం ఉందని మంత్రి కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి అని కరీంనగర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

చొప్పదండి, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని కరీంనగర్ జిల్లా సిఐటియు అధ్యక్షుడు యు. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చొప్పదండి మండల కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా ట్రంప్ తో చేసుకున్న వాణిజ్య ఒప్పందం దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి నష్టపరిచే విధంగా ఉన్నదన్నారు. వాణిజ్య సరుకులను విదేశాలకు సరఫరా చేయడానికి పన్నులు విధిస్తూ విదేశాల సరుకులు మన దేశానికి దిగుమతి చేసుకోవడానికి పన్నులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చు అన్న నిర్ణయాన్ని ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు.లేకపోతే మూడు వర్గ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతాయని హెచ్చరించారు. కార్మిక వర్గానికి నష్టపరిచే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఈనెల 12వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను



జయప్రదం చేయాలని కోరారు. గత 11 సం.రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందన్నారు. 11 సం.రాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిందన్నారు. అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ అణు చట్టం చేసిందన్నారు. వీటికి వ్యతిరేకంగా, 29 చట్టాల స్థానంలో తెచ్చిన ఈ 4 కోడులను ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగిద్దాం అన్నారు. కార్పొరేట్ సంస్థలు తమ స్వలాభం కొరకే తప్ప కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడం, సామాజిక న్యాయం పాటించడం, (రిజర్వేషన్లు) సామాజిక బాధ్యత నిర్వర్తించడం, పన్నులు సక్రమంగా చెల్లించడం లాంటి పనులు చేయకుండా ఆక్రమ మార్గాల ద్వారా బిలియనీర్లుగా మారుతున్నారని, 162 కుటుంబాలు 25 శాతం దేశ సంపదను కల్గి ఉన్నారని అన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసే పద్ధతిలో అమెరికాతో , యూరోపియన్ యూనియన్ తో ఒప్పందం చేసుకుందని విమర్శించారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడితే దేశభక్తి ముసుగులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదులకు సాగిల పడుతుందన్నారు. ఇది దేశంలోని కోట్లాదిమంది కార్మికులకు, రైతులకు తీవ్రంగా నష్టం చేసే చర్యలు అన్నారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఇప్పటికే యూనియన్ల జనరల్ బాడీలు, బుక్లెట్ లు, కరపత్రాల పంపిణీ, సమ్మె నోటీసులు ఇవ్వడం వంటి సన్నాహకాలు పూర్తి చేశామన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

## – కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి – అభివృద్ధి బాధ్యత నాదే





**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని, అభివృద్ధి బాధ్యత తనదేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 13, 23 వార్డులలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని డాక్టర్ సాయి సుధారాణి, 23వ వార్డు అభ్యర్థిని కొండపల్లి సరిత లతో పాటు మిగిలిన వార్డులలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అభ్యర్థిని తరుపున ఎమ్మెల్యే 13వ వార్డు అభ్యర్థిని డాక్టర్ సాయి సుధారాణి వైద్య వృత్తి చేసి ప్రజల సమస్యలు తెలిసినటువంటి యువనాయకురాలు రాజకీయాల్లోకి రావడం గొప్ప విషయమన్నారు. ఈ ప్రాంతాంలో పోటి చేసే వారు ఒకరు గుడిలో ఇంకొకరు ఇంట్లో వాళ్ళు గెలిచి ఎం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఎమ్మెల్యే గా నేనే ఉన్నానని, మీకు ఇతర పార్టీల వారు ఏమి చేస్తారని, వారి వల్ల ఏమి జరుగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు వంటి సంక్షేమ పథకాలు ఇస్తున్నామని, త్వరలోనే మరికొన్ని పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని గుర్తు చేశారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామని, ఏప్రిల్ నెలలో అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రక్రియ మరో మూడేళ్లు కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి హామిలు ఇస్తొన్నారని, ఇండిపెండెంట్ అభ్యర్థి హామిలు ఇస్తున్నారని, వారికి ఏమైనా ప్యాక్టరీలు ఉన్నాయా అధికారంలో ఉన్నారా అన్ని ప్రశ్నించారు. వారి హామిలు నమ్మి మోసపోతే గోస పడతారని ఆలోచన చేయాలని సూచించారు. ఓటుకు 5వేలు, 6 వేలు ఇస్తామని అంటున్నారని, ఆ డబ్బులను తోసుకొని ఓటు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థిని చేతి గుర్తుకే వేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని సాయి సుధారాణి ని గెలుపిస్తే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల ఇండ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత తనదేనని తెలిపారు. డి బ్లాక్ రోడ్డు, డ్రైనేజ్, స్నానాల ఘాట్, స్మశాన వాటిక నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వార్డులో క్రీడా స్థలం, దేవాలయాల అభివృద్ధి చేస్తామని, పుజారులను కూడా నియమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంకా 3 ఏళ్ళు అధికారంలో ఉంటామని, ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా అమలు చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. అనంతరం 23వ వార్డులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లు మాట్లాడుతూ 23వ వార్డులో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి సారయ్యకు కార్మిక సంబంధాలే తప్ప ప్రజలతో సంబంధాలు లేవన్నారు. అధికారంలో మన ప్రభుత్వం ఉందని, ఇక్కడ మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా నేను ఉన్నానన్నారు. ఈ ప్రాంత యువతకు పూసపల్లి ఓసి లో ఉద్యోగాలు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అన్ని సంస్థలను ప్రైవేట్ పరం చేయడం జరుగుతుందని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ బిజెపి ప్రభుత్వంపై ఏమి పోరాటాలు చేశారని, ఏమి సాధించారని ప్రశ్నించారు. ఇక్కడ సిపిఐ పార్టీ, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హామీలు ఇస్తున్నారని, మీరు ఏం చేస్తారని, ఏం తెస్తారని, మీరు అధికారంలో లేరు కదా అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని అభ్యర్థిని కొండపల్లి సరిత ను గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతంలో ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని, గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. సారయ్య, హరిప్రియ లు మీ దగ్గరకు వస్తే ఏం హామీలు అమలు చేస్తారని అడగాలని సూచించారు. ప్రజలందరి కోసం ఆలోచన చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఎర్రజెండా పార్టీ పేదల కోసం ఉద్యమాలు చేయరు కానీ, పేద ప్రజలను అణగదొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ దేశంలో పేదలందరికీ సన్నబిమిచ్చే రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఇల్లను మున్సిపాలిటీలో 65 శాతం బీసీలకు సీట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. ఇక్కడ బీసీ నినాదం ఎత్తుకొని కొందరు తిరుగుతున్నారని, వారితో ఏమీ జరగదన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వం కావాలా.. అరాచకం చేసే వ్యక్తులు కావాలా అనేది ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. పేదలందరికీ కార్పొరేట్ విద్యను మించి నాణ్యమైన విద్యను అందించాలని రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకురావడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. పేదలందరికీ నాణ్యమైన వైద్యం కోసం వంద పడకల ఆసుపత్రి నిర్మాణ దశలో ఉందన్నారు. మున్సిపాలిటీ లోని ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం 8, 14 వార్డులకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### జెడ్పిహెచ్ఎస్

## పట్వారి గూడెంలో అల్పాహార కార్యక్రమం




**దమ్మపేట,ఫిబ్రవరి.09,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం,పట్వారి గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం అల్పాహార కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పాటు గ్రామస్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కూరం అర్జున్ రావు, వైస్ సర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, పాఠశాల ఏఏపీసీ కోటేశ్వరి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఆర్. వెంకటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్యా అభివృద్ధికి ఈ అల్పాహార పథకం ఎంతో ఉపయోగకరమని వక్తలు తెలిపారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు

### – మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము, అభిషేకాలు, అన్నదానం వైభవంగా నిర్వహణ




**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. శైవ సంప్రదాయంలో సోమవారం అత్యంత పవిత్రమైన దినంగా భావించబడటంతో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము, ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ప్రతి సోమవారం శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో ఈ రోజున నిర్వహించే అభిషేకాలు, రుద్రార్చనలు భక్తులకు శుభఫలితాలను అందిస్తాయని పండితులు తెలిపారు. ఆలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించగా, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, శివభక్తులకు మహా ప్రసాదాన్ని వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి బుచ్చన్నగూడెం గ్రామానికి చెందిన బన్నె రాంబాబు, కమలమ్మ దంపతులు సహకరించి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణతో పాటు పాలకమండలి సభ్యులు గుజ్జ పూర్ణచంద్రరావు, రుంజ బుచ్చమ్మ, బోయినపల్లి వెంకటేశ్వర్లు తదితర సభ్యులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు దీక్ష పట్టుదలతో చదవాలి

### – జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి






**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రజాజ్యోతి:** ప్రతి విద్యార్థి రోల్ మోడల్ తయారవుతూ విజయాలు సాధించాలంటే దీక్ష పట్టుదలతో చదవాలని ఇల్లెందు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక సాహితీ జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సభలో జడ్జి మాట్లాడుతూ ఇంటర్ విద్య ప్రతి విద్యార్థికి దిక్సూచి లాంటిదని, జీవితాలను సరి చేసుకోవాల్సిన సమయం కూడా ఇదేనని, కాబట్టి లక్ష్య సాధనతో చదవాలని సూచించారు. విద్యార్థులు చెడు మార్గం వైపు వెళ్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని, జీవితంలో మాయని మచ్చలుగా మిగిలిపోయి ప్రభుత్వ ఉద్యోగాల్లో అనర్హులుగా మిగిలిపోతారన్నారు. ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనను అలవర్చుకొని తల్లిదండ్రులకు, చదువుతున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి ఆదర్శంగా నిలవాలని కోరారు. సాహితీ జూనియర్ కళాశాలలో మంచి ఫ్యాకల్టీ ఉందని, కఠిన శ్రమ చేస్తూ పరిగెత్తితే విజయం తమ వెనుకనే ఉంటుందని తెలిపారు. అనంతరం కళాశాల యజమాన్యం తరపున డైరెక్టర్ నాగిరెడ్డి నిర్మల దంపతులు జడ్జిని శాలవాతో సత్కరించారు. అదేవిదంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామలింగేశ్వరరావు, సాహితి డైరెక్టర్లు యంసి నాగిరెడ్డి, డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, మాచినేని శ్రీనివాస్, ప్రిన్సిపల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎవరెవరు ఎక్కడ ఓటేస్తారంటే..?

### – 22 వార్డులు, 35 బూత్‌లలో ఓటేయనున్న ఓటర్లు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 08, ప్రజాజ్యోతి:** రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో 22 వార్డులలో గల ఓటర్లు 35 బూత్ లలో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.. ఎవరెవరు ఎక్కడ ఓటేస్తారంటే..1వ వార్డ్ లో ఓటర్ లు వడ్డెర బజార్ ప్రైమరీ స్కూల్లో రూమ్ నెంబర్ 1, రూమ్ నెంబర్ 2 లో, రెండవ వార్డ్ ప్రైమరీ స్కూల్ దొంతికుంట రూమ్ నెంబర్ 1 లో, వార్డు నెంబర్ 3 ప్రైమరీ స్కూల్ దొంతికుంట రూమ్ నెంబర్ 2, రూమ్ నెంబర్ 3 లో, వార్డు నెంబర్ 4 తిరువూరు నాగేశ్వరరావు వీధిలోని ప్రైమరీ స్కూల్, వార్డ్ నెంబర్ 5 రింగ్ రోడ్ లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వార్డు నెంబర్ 6 మున్సిపాలిటీ దగ్గర ఉన్న మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ లో, వార్డు నెంబర్ 7 పేట మాలపల్లి పాత ఊరు ప్రైమరీ స్కూల్లో, వార్డు నెంబర్ 8 ప్రైమరీ స్కూల్ అటెండర్స్ కాలనీ రూమ్ నెంబర్ 1, రూమ్ నెంబర్ 2 లో, వార్డ్ నెంబర్ 9 నందమూరి నగర్ ప్రైమరీ స్కూల్ రూమ్ నెంబర్ 1, రూమ్ నెంబర్ 2 లో, వార్డు నెంబర్ 10 ఏ ఎస్ ఆర్ నగర్ ప్రైమరీ స్కూల్ రూమ్ నెంబర్ 1లో, వార్డు నెంబర్ 11 మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ రూమ్ నెంబర్ 1, రూమ్ నెంబర్ 2 లో వార్డు నెంబర్ 12 జిల్లా పరిషత్ బాలికల పాఠశాల రూమ్ నెంబర్ 1, వార్డు నెంబర్ 13 గుర్రాల చెరువు ప్రైమరీ స్కూల్ రూమ్ నెంబర్ 1లో, వార్డు నెంబర్ 14 జిల్లా పరిషత్ బాలికల పాఠశాల రూమ్ నెంబర్ 2, వార్డు నెంబర్ 15 మండల ప్రజా పరిషత్ పాఠశాల( ఉర్దూ ), వార్డు నెంబర్ 16 జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాల రూమ్ నెంబర్ 1, రూమ్ నెంబర్ 2లో వార్డు నెంబర్ 17 రింగ్ రోడ్డు జిల్లా ప్రజా పరిషత్ బాలురు పాఠశాల రూమ్ నెంబర్ 2, వార్డు నెంబర్ 18 రింగ్ రోడ్డు లోని బాలుర పాఠశాల ఈస్ట్ బ్లాక్ రూమ్ నెంబర్ 1, రూమ్ నెంబర్ 2 వార్డు నెంబర్ 19 రింగ్ రోడ్డు లోని బాలుర పాఠశాల ఈస్ట్ బ్లాక్ రూమ్ నెంబర్ 3 రూమ్ నెంబర్ 4 లో వార్డు నెంబర్ 20 మండల ప్రజా పరిషత్ పాఠశాల బీసీ కాలనీ రూమ్ నెంబర్ 01, రూమ్ నెంబర్ 02, వార్డు నెంబర్ 21 మండల ప్రజా పరిషత్ పాఠశాల పాత పేరాయిగూడెం రూమ్ నెంబర్ 01, రూమ్ నెంబర్ 2లో వార్డ్ నెంబర్ 22 రింగ్ రోడ్డు లోని బాలికల జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల రూమ్ నెంబర్ 3 రూమ్ నెంబర్ 4 బూత్ లలో ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నారు.

### అక్రమ ఇసుక రవాణాపై

## దమ్మపేట పోలీసుల కఠిన చర్యలు



**దమ్మపేట,ఫిబ్రవరి.09,(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొవ్వూరు ప్రాంతం నుండి తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని అచ్చుతాపురం క్రాస్ రోడ్ వద్ద దమ్మపేట పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన లారీని తదుపరి చర్యల నిమిత్తం మైనింగ్ విభాగం అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే ఎవరిపైనైనా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

### అన్నపురెడ్డిపల్లి గ్రామ ప్రజలకు

## ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా వివరాల నవీకరణ శిబిరం

### – ఫిబ్రవరి 10న అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 9,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటేల్ ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి గ్రామ ప్రజల కోసం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా వివరాల నవీకరణ శిబిరాన్ని ఫిబ్రవరి 10వ తేదీన అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ సెక్రెటరీ పఠాన్ యూనిస్ ఖాన్ తెలిపారు.అన్నపురెడ్డిపల్లి గ్రామ పరిధిలో బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ఈ శిబిరానికి హాజరై తమ ఖాతా వివరాలను తప్పనిసరిగా నవీకరించించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖాతా వివరాల నవీకరణకు వచ్చే వారు తమ బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు, పాన్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అలాగే కొత్తగా బ్యాంకు ఖాతా తెరవదలచిన వారు ఆధార్ కార్డు, పాస్ ఫోటో, మొబైల్ నంబర్ తీసుకొని శిబిరానికి హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామ సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్ గ్రామ ప్రజలకు సమాచారం తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని వారు పేర్కొన్నారు.

## కటకం పద్మావతిని ఆశీర్వదించండి




**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఐక్య కూటమి బలపరిచిన రెండో వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని కంటకం పద్మావతిని రెండో వార్డు ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం మాజీ కార్పొరేటర్ రామారావు, నాయకులు శివకుమార్, పాపారావు, ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కోరారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని, బిఆర్ఎస్ అభ్యర్థిని కటకం పద్మావతి కి మరోమారు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చోల్లేటి సాయిరాం పుట్టినరోజున అన్న దానం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి ): మనం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రతినిత్యం నిరుపేదలకు, ఆకలితో అలమటిస్తున్న వారికి నేను సైతం ఉన్నానంటూ ముందుకు వస్తున్న మనం " 495 వ రోజున చిట్యాల మండలం చిన్నకాపర్తి



చెందిన శ్రీ రాజరాజేశ్వరి జ్యువెలరీ యాజమాన్యులు, చిన్న కాపర్తి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చొల్లేటి సాయిరాం జన్మదిన సందర్భంగా వందమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మనం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మనం స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐదవ సారి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

మొదటిపేజీ తరువాయి..

మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్స్ ఎగ్గొట్టి దుబాయ్‌కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్‌లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది.నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్‌విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్‌కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు. ప్రధాన నిందితుడు దుబాయ్ నుంచి ఈ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు గుర్తించారు.

## ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూడాలన్నారు.

## బిఆర్ఎస్ ప్రచారంతో కార్యకర్తల్లో జోష్

కాంగ్రెస్ హామీలపైనే నేతల విమర్శలు
సుడిగాలి పర్యటనలతో ప్రచారం ముగింపు

హైదరాబాద్,ఫిబ్రవరి,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోయింది. చివరి రోజు కెటిఆర్, హరీష్ రావులు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు సంధించారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పటికే వార్డులు, డివిజన్ల అభ్యర్థులు సహా బీఆర్ఎస్ ముఖ్య నేతల నుంచి గల్లీ నాయకుల వరకు ప్రచార క్యాంపెయిన్‌లో మునిగిపోయారు.గత పదేండ్లలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటనలు చేపట్టారు. నిత్యం ఐదు లేదా ఆరు మున్సిపాలిటీలను చుట్టేసారు. ఓటర్లతో మమేకమై గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ ఇప్పటికే రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఆదివారం తాండూరు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ చేసిన మోసాలను బహిరంగసభా వేదికలపై ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల పేరిట వంచించిన తీరును వివరిస్తూ ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందాలను ఎండగడుతున్నారు. మరోవైపు హరీశ్‌రావు వారం రోజులుగా అలుపెరగకుండా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ పరిధిలోని సిద్దిపేట, గజ్వేల్, మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో పర్యటించారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలన కుంభకోణాలకు నిలయంగా మారిందని ఆరోపణాస్త్రాలు సంధించారు. బీజేపీ తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు విడమరిచి చెప్పారు. ఆదివారం పటాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డి, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. ప్రచారంలో భాగంగా హరీశ్‌రావు సంగారెడ్డి జిల్లాలో ఆదివారం ఒకేరోజూ 15 కార్న ర్ మీటింగ్‌లో పాల్గొని రికార్డు సృష్టించారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది. కేటీఆర్, హరీశ్‌రావు నిర్వహించిన సభలు, సమావేశాలకు పెద్దసంఖ్యలో జనం కదిలివచ్చారు. వారి ప్రసంగాలను ఆసక్తిగా వినడం కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ నేతలపై విసిరిన పంచ్‌లకు ఈలలు, చప్పట్లతో ప్రతిస్పందనలు మార్మోగాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి దుర్భాషలాడుడిన తీరుపై ప్రజలు పిడికి÷-లలెత్తి ఆగ్రహాన్ని ప్రదర్శించారు. కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధిచెప్తామని హెచ్చరించారు.

# గ్యారంటీల గాలికి..

## రెండేళ్ల పాలనలో అటకెక్కిన హామీలు...

- ఎన్నికల ప్రచారంలో మభ్యపెట్టే మ్యానిఫెస్టో
- పెన్షన్లు పెంచింది లేదు.. కొత్త పెన్షన్ల ఊసే లేదు
- మహిళలకు ₹2500 ఎక్కడ..?
- తులం బంగారం దేవుడెరుగు..!
- రైతు భరోసా నాలుగు సీజన్లలో ఒక్కసారే..!
- ఇదేనా ప్రజా ప్రభుత్వం..?
- ప్రభుత్వంపై మండిపడుతున్న ప్రజలు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన, ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీల అమలు మాత్రం ప్రజలకు అందని ద్రాక్షగానే మారింది. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను ఆకర్షించిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన అనంతరం ఒక్కో హామీని పక్కన పెట్టిందనే విమర్శలు నిత్యం వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పేదలు, మహిళలు, రైతులు, వృద్ధులు ఆశగా ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలు అమలుకాకపోవడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పుడు కేవలం రాజకీయ నినాదాలుగానే మిగిలిపోయాయని ప్రజలు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు.**

సదాశివనగర్ ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన, ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీల అమలు మాత్రం ప్రజలకు అందని ద్రాక్షగానే మారింది. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను ఆకర్షించిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన అనంతరం ఒక్కో హామీని పక్కన పెట్టిందనే విమర్శలు నిత్యం వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పేదలు, మహిళలు, రైతులు, వృద్ధులు ఆశగా ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలు అమలుకాకపోవడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పుడు కేవలం రాజకీయ నినాదాలుగానే మిగిలిపోయాయని ప్రజలు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు.

**పెన్షన్లపై నిరాశ**

వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఆధారంగా జీవిస్తున్న పెన్షన్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. పెన్షన్ మొత్తాన్ని పెంచుతామని, అర్హులందరికీ కొత్త పెన్షన్లు అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు పెన్షన్ పెంపు మాటే లేదు. కొత్త పెన్షన్ల మంజూరూ ఆగిపోయిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మహిళలకు ₹2500 హామీ ఏమైంది..?**

ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీపై ఇప్పటికీ ఎలాంటి ప్రకటన లేదు. మహిళలు ఆశగా ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో "ఈ హామీ నిజంగానే అమలవుతుందా?" అనే సందేహాలు తలెత్తుతున్నాయి.



**తులం బంగారం – మాటల్లోనేనా..?**

ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీ పరిస్థితి మరింత అస్పష్టంగా మారింది. ఈ పథకం అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో, ఇది కూడా కాగితాలకే పరిమితమైందనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది.

**రైతు భరోసా.. పేరుకే భరోసా:**

రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా పథకం కీలకంగా ఉండాల్సినప్పటికీ, గత రెండేళ్లలో నాలుగు సీజన్లకు గానూ ఒక్కసారి మాత్రమే సాయం అందిందని రైతులు వాపోతున్నారు. యాసంగి, ఖరీఫ్ సీజన్లు గడిచిపోతున్నా, పెట్టుబడి సాయం సమయానికి రాక అప్పులపాలవుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇదేనా ప్రజా ప్రభుత్వం..?**

ప్రజల సంక్షేమమే లక్ష్యమని చెప్పిన ప్రభుత్వం, హామీల అమలులో విఫలమవుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే ప్రజా ప్రభుత్వమని ఎలా చెప్పుకుంటారు?" అంటూ గ్రామ గ్రామాల్లో అసంతృప్తి వెల్లువెత్తుతోంది.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హామీల అమలుపై స్పష్టత ప్రకటించాలని, మాటలకే కాకుండా చేతల్లో చూపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహం మరింత తీవ్రమయ్యే




అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు



మొదటిపేజీ తరువాయి..

సాధించాలని చూశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు సైతం ప్రచారంలో బిజీగా గడిపారు. సోమవారం సాయంత్రం ప్రచారం ముగియనుండడంతో ప్రరచారాన్ని ఉరుకులు పెట్టించారు. ఆయాచోట్ల కాంగ్రెస్ , బిజెపి, బిఆర్ఎస్ నేతలు



తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సపల్ కేంద్రాల్లో ప్రతిష్మాత్మక ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అభ్యర్థులు పట్టణ ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు తమదైన శైలిలో ప్రచారం చేపట్టారు. మరోవైపు అమలుకాని కాంగ్రెస్ హామీలను ఎండగడుతూ బిఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు. అన్ని పార్టీల వాళ్లు ర్యాలీలతో హోరెత్తించారు..గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యంగా మహిళలకు బొట్టుపెట్టి తమ పార్టీ విధానాలను వివరిస్తూ ఓట్లు అడగడం విశేషం. బిఆర్ఎస్ అగ్రనేతలైన కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారపర్వాన్ని తమ భుజాన వేసుకున్నారు. కారుకు ఓటేసి మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిస్తూ ముందుకుసాగారు. సిఎం రేవంత్ సహా మంత్రులు పలు చోట్ల ప్రచారంలో కనిపించారు. బిజెపిలో ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిష్ రెడ్డి, అధ్యక్షుడు రాంచంద్రరావు సహా ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేపట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి కూడా ప్రచారంలో దూకుడు ప్రదర్శించింది. బల్దియాల్లో జరిగిన ప్రచార సభల్లో పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి ఓటర్లతో మమేకమయ్యారు. మహిళలు, యువతతో ముచ్చటించి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచార ర్యాలీల్లో పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపారు. అన్ని పార్టీలు మున్సిపాలిటీల వారీగా ఇచ్చార్జిలను నియమించి పక్కా ప్రణాళికతో క్యాంపెయిన్‌ను హోరెత్తించారు. ఘాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సభలకు జనం నుంచి మంచి స్పందన కనిపించింది. ఇప్పటికే అన్ని ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ సహా బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తమ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం చేపట్టారు. సోమవారం పలు జిల్లాల్లోని బల్దియాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పలు జిల్లాల్లోని మున్సిపాలిటీలను చుట్టేశారు. అలాగే మెజార్టీ మంత్రులు తమ నియోజకవర్గాల పరిధిలోని బల్దియాల్లోనే మకాంవేసి ఓట్లు అభ్యర్థించారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పలు మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. మున్సిపల్ ప్రచారపర్వంలో బీజేపీ కూడా ముందంజలో ఉంది.ఆ పార్టీ అభ్యర్థుల తరఫున కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పార్టీ ఎంపీలు అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలను చుట్టేశారు. సంకల్ప యాత్రల పేరిట ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పార్టీ మహామహులు ప్రచారం సాగించారు.

## కాంగ్రెస్‌కు కాదు.. బీఆర్ఎస్‌కు ఓటేయండి

మొదటిపేజీ తరువాయి..

నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే.. కొంతకాలంగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్న మహిపాల్ రెడ్డి, పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన సోదరుడు



మధుసూదన్ రెడ్డి సహా కొందరు అనుచరులు ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తమ నియోజకవర్గానికి ఎలాంటి ప్రయోజనాలు రాలేదన్న కారణంతో.. మహిపాల్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఆయన అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరతారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన మహిపాల్ రెడ్డి.. ప్రస్తుతం ఆ పార్టీపై విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## 11న మున్సిపల్ పరిధిలో సెలవు

మొదటిపేజీ తరువాయి..

స్థానిక సంస్థలకు ఈ నెల 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ 10, 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఈ నెల 11 నుండి 13 వరకు సెలవులు ప్రకటిస్తూ జారీ చేశారు. మున్సిపల్ ఎలక్షన్లకు సంబంధించి ఈ నెల 10న పోలింగ్ మెటీరియల్ పంపిణీ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. 11న పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి టిఫిన్, భోజనం, స్నాక్స్ వంటివి అందజేయాలని ఆదేశించారు.

## డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని ఆందోళన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి): దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోవడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తంచేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బ్జడెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాలపై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బీఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967